నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com
1

కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

నవతెలంగాణ - మహబూబ్ నగర్



కింగ్ షర్టు కాన్ కరొక్టే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం గాంధీ రోడ్ హైస్కూ ల్లో కింగ్ షటోకన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ పర్యవేక్షణలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రీటింగ్ టెస్టు లో సయ్యద్ అమేదుల్లా అజ్మత్ అసద్ సఫారీ గ్రీన్ బెల్ట్, భూమి కిబ్రా బేగం గ్రీన్ బెల్ట్, కె తనీష్ ఎల్లో బెల్ట్ సాధించారని మాస్టర్ జహంగీర్ షాష ఖాద్రి తెలిపారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి అకాడమీకి గుర్తింపు తేవాలని విద్యార్థులకు తెలిపారు.

చినుకు పడితే చిత్తడే

- బాలానగర్ మండల కేంద్రంలోని కాలనీలో పెరుకుపోయిన చెత్తాచెదారం
- పచ్చదనం పరిశుభ్రత ఇదేనా.. ?



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారాయని కాలనీ వాసులు అన్నారు. పోస్ట్ ఆఫీస్ కాలనీ వెనకాల ముందు భాగంలో సీసీ రోడ్ల పైన నీరు పేరుకుపోవడంతో గృహనిదారులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ కార్మికులు కాలేజీలో ఉన్న పేరుకుపోయిన నీటిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు తెలిపారు. గ్రామ కార్యదర్శి జగన్ విచారించగా సీసీ రోడ్డు వేసేటప్పుడు నిర్లక్ష్యమైనందున నీరు నిల్వ ఉంటుందని ఆయన అన్నారు మీరు మట్టి మొరం పోయించుకోవాలని గ్రామ కార్యదర్శి అంటున్నారని స్థానికులు తెలిపారు.

మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్‌ను కలెక్టర్ సందర్శన



నవతెలంగాణ-మహబూబ్ నగర్

స్వచ్ఛ దనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 2 వ రోజు మహబూబ్ నగర్ మండలం మన్యంకొండలో గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా సురక్షిత తాగు నీరు సరఫరా, తాగునీరు టెస్టింగ్ ల్యాబ్ ద్వారా త్రాగు నీరు పరీక్షించి కలెక్టర్ పరిశీలించారు. మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 78 ఆవాసా లకు,నారాయణ పేట జిల్లాలోని 187 ఆవాసాలకు తాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు.కలెక్టర్ వెంట మిషన్ భగీరథ ఎస్. ఈ జగన్ మోహన్, ఈఈ ఇంట్రా పుల్లారెడ్డి, ఈఈ గ్రిడ్‌వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

స్కూల్ స్వీపర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- జడ్పీ సీఈఓ కు వినతి




నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న 130 మంది స్కూల్ స్వీపర్లకు 10 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క చంద్రాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఈఓ వెంకట్ రెడ్డిని స్కూలు స్వీపర్ల సంఘం నాయకులు సన్మానించారు. మా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.11 నెలల నుంచి స్కూలు స్వీపర్లు గౌరవ వేతనం చెల్లించకుండా స్వీపర్లతో వెట్టిచాకిరి చేస్తున్నారని వారన్నారు.చాలు చాలు వేతనాలతో అనేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పోరాట ఫలితంగా రూ.5,200 చేయడం జరిగిందన్నారు.వీటిని కూడా జిల్లా అధికారులు బిల్లులు చేయకుండా యూకుబేర్ పేరుతో స్వీపర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో 5 6 తేదీలలో జీతాలు తీసుకుంటున్న మహబూబ్‌నగర్ జిల్లా మాత్రం వెనుక బడిందని ఆయన విమర్శించారు పది నెలల నుండి వేతనాలు అంద కుంటే జీవన ఎలా కొనసాగుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణం జీతాలు విడుదలకు సీఈఓ చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రుణమాఫీ అవకతవకలపై విచారణ



నవతెలంగాణ-గండీడ్



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణమాఫీ అవకతవకలు జరిగాయని మంగళ వారం వివిధ పత్రికలోవెలువడిన ప్రచురణలతో జిల్లా యంత్రాంగం విచారణ చేపట్టారు.రైతులకు తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో సహకార సిబ్బంది రుణం తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో రైతుల చరవాణికి మాఫీ అయినట్లు మెసేజ్ రావడంతో కంగుతున్న లబ్ధి దారులు సోమవారం కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేయడంతో జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపడుతున్నారు.జిల్లా కోపరేటివ్ అధికారి ఏ. పద్మ రికార్డులను పరిశీలించారు.సిబ్బంది వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, రుణమాఫీ ఎలాంటి అవకతవకలు జరగ కుండా చూడాలని సిబ్బందికి సూచించారు.అక్రమాలకు పాల్పడిన ఎవరి నైనా ఉపేక్షించేది లేదన్నారు.సమగ్ర విచారణ జరిపి నివేదికను ఉన్నత అధి కారులకు సమర్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో జీఎం.ప్రభాకర్ రెడ్డి, మేనే జర్ వెంకటయ్య,చైర్మన్ లక్ష్మీనారాయణ,సీఈఓ ఆశన్న సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి ప్రభుత్వ పాఠశాలలో వేద విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలోమంగళవారం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో స్నేహ ఫౌండేషన్ మేనేజర్ పెద్దాయపల్లి మాజీ సర్పంచ్ ఇప్పనూరు శంకర్, నాయకులు, పలువురు పాల్గొన్నారు.



పెరిగిన వైద్యసేవలు

- వైద్యం కరువైన ప్రాంతాల్లో వైద్య కళాశాలలతో విస్తృత సేవలు
- ఐదు జిల్లాల్లో మెడికల్ కాలేజీ లు
- పట్టణ ఆస్పత్రుల్లో పెరిగిన వైద్య సేవలు
- రెండేళ్లలో మరిన్ని సేవలు అందుబాటులోకి..

కరువుకాటకాలకు నిలయమైన ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒకప్పుడు వైద్యం అందుబాటులో ఉండేది కాదు. ఆకు అలములు, పసరు వైద్యం చేయించుకునే పాలమూరు జిల్లాలో అత్యాధునిక వైద్యం అందుబాటులోకి రానున్నది. చిన్న చిన్న ఎక్సరేలు, స్కానింగ్ లకే పాలమూరు, హైదరాబాద్ పట్టణాలకు పరిగెత్తే రోగులు నేడు జిల్లా కేంద్రాల్లోనే విస్తృత సేవలు పొందేందుకు ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాయి.గత ఐదేళ్ల కాలంలో మహబూబ్‌నగర్,వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసి, వైద్య సేవలను సామాన్యులకు అందించేలా కళాశాలలను తీర్చిదిద్దుతున్నది.



నవతెలంగాణ-మహబూబ్ నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

ఐదేళ్ల క్రితం ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేసింది. అందుకు అవసరమైన ఆహ్లాదకరమైన ప్రాంతాలను ఎంపిక చేసుకొని వైద్య కళాశాలను నిర్మాణం చేపట్టడంతో పాటు అతి త్వరలోనే మెడికల్ కళాశాలను అందుబాటులోకి తెచ్చి వైద్య సేవలను విస్తృతపరిచింది. హైదరాబాద్‌కు వెళ్లాల్సిన డయాలసిస్, ఎమ్మారై, సిటీ స్కానింగ్ సెంటర్లను అందుబాటులోకి తేవడంతో చాలామంది రోగులు స్థానికంగానే వైద్యం చేయించుకుంటున్నారు. దీంతో రోగులకు కాలయాపనతో పాటు ఆర్థిక నష్టం నుంచి కొంత ఉపశమనం కలుగుతోంది. ఇదే వరవడిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగింపుగా ప్రతి జిల్లా కేంద్రానికి ఒక మెడికల్ కళాశాలను తీసుకురావడం వల్ల హైదరాబాదులో వైద్యం ఖర్చులను తగ్గించినట్లు అవుతుందని భావించి ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను కేంద్రం ద్వారా మంజూరు చేయించింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగానూ, ప్రత్యేకంగా వెనుకబడిన పాలమూరు జిల్లాలో ని ఐదు మెడికల్ కళాశాలలు రావడంతో ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎన్నో వైద్య సేవలు పొందేందుకు అవ కాశం కలిగింది. ప్రస్తుతం ప్రతి ప్రభుత్వాసుపత్రిలో 54 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తుండడం శుభపరిణామంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుత కాంగ్రెస్, ఎన్డీఏ ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఖర్చుతో కూడు కున్న వైద్య పరీక్షలను కూడా నిర్వహిస్తే బాగుంటుందని రోగులు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాకు 575 సీట్ల కేటాయింపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 3690 సీట్లు ఉండగా ఒక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే 575 సీట్లు ఎన్ఎంసి కేటాయించింది.పాలమూరు జిల్లాలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి కేటాయించిన మెడికల్ కళాశాలకు ఇప్పటికే నేషనల్ మెడికల్ కౌన్సిల్ 175 సీట్లను కేటాయించింది. అలాగే వనపర్తికి 150, నాగర్‌కర్నూల్, గద్వాలకి 50, నారాయణపేటకు 50 సీట్ల చొప్పున కేటాయించింది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన మహబూబ్‌నగర్ కళాశాలలో ఇప్పటికే నాలుగు మెడికల్ కళాశాల బ్యాచులు కొనసాగుతుండగా వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రెండు బ్యాచ్లు పూర్తవుతుంది.జోగులాంబ గద్వాల నారాయణపేట జిల్లాలో రెండవ సంవత్సరం బ్యాచులు కొనసాగుతున్నాయి. అనుమతుల రీత్యా సీట్ల సంఖ్యను పెంచుతూ ఎన్ఎంసి నిర్ణయం తీసుకుంటుంది. సీట్లా పెంపు ద్వారా ప్రతి జిల్లాలోని రోగులకు వైద్య పరంగా ఎంతో ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాకు 575 సీట్ల కేటాయింపుతో అన్ని బ్యాచ్లో కలిపి దాదాపు 1500 మంది విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు.

అందుబాటులో ఉన్న వైద్య కోర్సులు

ప్రస్తుతం మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో 15 రకాల వైద్య కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అటానమీ, జియాలజీ, బయో కెమిస్ట్రీ, ఫార్మా కాలజీ, మైక్రోబయాలజీ, పాతాళజి, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, సర్జరీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, రేడియాలజీ, డెర్మటాలజీ, సైకియాట్రిక్ కోర్సుల్లో ప్రతి మెడికల్ కళాశాలలోనూ విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విద్య బోధనకు సంబంధించి ప్రొఫెసర్లు అన్ని రంగాలకు కలిపి 100కు పైగా ఉండగా, కళాశాలలో నర్సింగ్ వైద్య సిబ్బంది 300 మంది, ఇతర సిబ్బంది 300 వరకు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న మెడికల్ కళాశాలలో మహబూబ్‌నగర్ తర్వాత వనపర్తి మెడికల్ కళాశాల రేటింగ్ విషయంలో ముందంజలో ఉంది.

వైద్య విద్యార్థులకు కొనసాగుతున్న సమస్యలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెడికల్ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు రోడ్డు సౌకర్యాలు సరిగా లేక బస్సుల రాకపోకలు, సిబ్బంది సమయపాలనకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రతి కళాశాలలో 700 నుంచి 1000 మంది వరకు సిబ్బంది పనిచేస్తుండడంతో అక్కడికి ప్రత్యేకంగా రవాణా సౌకర్యం అవసరం ఉంది. దీనిపై ప్రభుత్వఅధికార యంత్రాంగం దృష్టి సారించి రవాణా సౌకర్యానికి అసౌకర్యం కలగకుండా చూడాలని వైద్య విద్యార్థులు కోరుతున్నారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రం బయటే మెడికల్ కళాశాలలో ఏర్పాటు కావడంతో రాత్రిళ్ళు సిబ్బంది విద్యార్థులు బయటికి వెళ్తే చీకటి మయంగా ఉంటుందని విమర్శలు వస్తున్నాయి. సిబ్బందికి సరిపడా ఆర్టీసీ నుంచి గాని లేదా మెడికల్ కళాశాల నిర్వహణ కోసం ప్రత్యేక బస్సులు అవసరమని వైద్య విద్యార్థులు కోరుతున్న పరిస్థితి ఉంది.



వైద్యంలో ఉన్నత స్థాయికి ఎదుగుతాం

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటైన మెడికల్ కళాశాలల్లో విద్యా బోధనతోపాటు రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని ఆశాభావం ఉంది. మెడికల్ కళాశాల అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజలు సహాయ సహకారాలు అందిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

డాక్టర్ ఆర్. సునందిని ,
వనపర్తి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

జయశంకర్ సేవలు మరువలేనివి

- ఘనంగా ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు
- తెలంగాణ తొలి దశ ఉద్యమ ఊపిరి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి , మలి దశ ఉద్యమానికి దిక్సూచి ప్రొఫెసర్ జయ శంకర్ అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేని వని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ... మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొని యాడారు. రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషి మరువ లేనిదన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆచార్య జయ శంకర్ సేవలు నేటి తరానికి తెలియచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహిం చాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయ శంకర్ పాత్ర తెలంగాణ యావత్తు సమాజం ఎల్లపుడు గుర్తుపెట్టుకుందని ఆయన తెలిపారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. తెలంగాణ ఉద్యమా నికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు.

రాజాపూర్ :నేటి తరానికి మరియు విద్యార్థుల మార్గదర్శి జయశంకర్ గారు మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రొపెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక పాత్ర పోషించారు. జయశంకర్ .ఆనాడు విశ్వవిద్యాలయంలో విద్యార్థులలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బీజం వేశారన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గండీడ్ : తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90 వ జయంతిని మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మండల వ్యాప్తంగా ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని,ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మర్చిపోదని జిల్లా కోపరేటివ్ అధికారి ఏ.పద్మ అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మీనారాయణ,డైరెక్టర్ జంగల్ల వెంకటయ్య,సీఈఓ ఆశన్నసహకారసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పాల్గొని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ అంటే మొదట గుర్తుకు వచ్చేది ప్రొఫెసర్ జయశంకర్ అని తన చివరి శ్వాస వరకు రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి అంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడే ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమ ంలో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ కోసం 1952 నుండి సాగిన మూడు ఉద్యమాలలో భాగ స్వామ్యం కావడంతో పాటు సారథ్యం వహించారని గుర్తు చేస్తూ గల్లీ నుండి ఢిల్లీ దాకా మళ్లీ ఢిల్లీ నుండి అంతర్జాతీయంగా తెలంగాణ కోసం తన పోరాటాన్ని వ్యాసాలు రాశారన్నారు. పరిశోధనలు, ఉప న్యాసాల రూపంలో వినిపించి స్వార్థం లేకుండా నిస్వార్థంతో తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించిన అసలైన సిద్ధాంతకర్తగా, తెలంగాణ జాతి పితగా చరిత్రపుటల్లో నిలిచిపోయే మహనీయుడని కొనియాడారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, అధ్యాపకులు డాక్టర్. పద్మ అనురాధ, డాక్టర్. శ్రీదేవి, మధుసూదన్ శర్మ డాక్టర్ హరిబాబు, విద్యార్థినులు పాల్గొన్నారు.







కొనసాగుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం

మహమ్మదాబాద్: స్వచ్ఛదనం., పచ్చ దనంలో ప్రజలంతా భాగ్య స్వాములు కావాలని డీఎల్ పీఓ పాండురంగయ్య తెలిపారు. మంగళవారం స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గాదిర్యాల్, నంచర్ల గ్రామాలను పరిశీలించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రామాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రజలను అధికారులకు కోరారు.మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రత ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ హాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

- జిల్లాకు 5 కాలేజీ హాస్టల్ మంజూరు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కుర్మయ్య



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

హాస్టల్ విద్యార్థుల,కాలేజీ హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, కొత్తగా జిల్లాకు 5 కాలేజ్ హాస్టల్ మంజూరు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు.మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కిషన్ పల్లి నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు.ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,ఏం మాణిక్యం రాజు, ఎం కురుమయ్య లు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల నుంచి సంక్షేమ ఆశలు విద్యార్థుల మెస్‌చార్జీలు పెరగడం లేదని వారన్నారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయన్నారు. ధరలు పెరగడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందడం లేదన్నారు. 10 సంవత్సరాల నుంచి హైస్కూల్ హాస్టల్ విద్యార్థులకు నెలకు950 రూపాయలు, కాలేజీ విద్యార్థులకు 1500 రూపాయలతో మూడు పూటలో భోజనం పెట్టడం ఎలా సాధ్యమ వుతుందన్నారు. రోజుకి 50 రూపాయలు. 50 రూపాయలకు ఒక టిఫిన్ కూడా రాదు, ఇలాంటి అప్పుడు.విద్యార్థులకు ఎలాంటి భోజనం అందుతుందో మనం అర్థం చేసుకోవచ్చు, మంత్రులు ఎమ్మెల్యేలు, ఐదు సంవత్సరాలకు ఒక సారి జీతభత్యాలు రూమ్ కిరాయి, ఫోన్ బిల్లులు, పెంచుకుంటారన్నారు. కానీ ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఎందుకు మెస్ చార్జీలు పెంచడం లేదని ప్రశ్నించారు.ఉన్నదాంట్లో నేను ప్రకారం హాస్టల్లో భోజనం పెట్టడం లేదని, విద్యార్థులకు నాసిరకమైన భోజనం అందుతుందని అన్నారు. జిల్లాలో 13 హాస్టల్లో సర్వే చేస్తే ఎక్కడ చూసిన ఇలాంటి పరిస్థితి ఉంది. జిల్లా యంత్రాంగం హాస్టల్ విజిట్ చేసి విద్యార్థుల బాధలు తెలుసుకోవాలని కోరారు. హన్వాడ మిడ్జిల్ బాలికల హాస్టల్‌కు డిఏహెచ్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వానాకాలంలో హాస్టల్లో విద్యార్థులు రోగాల బారిన పడకుండా మెడికల్ కిట్ సరఫరా చేయాలనే, నెలకోసారి మెడికల్ చెక్ అప్ చేయాలని తెలిపారు. ప్రతి హాస్టల్లో మంచి నీటి వసతి కల్పించాలన్నారు.ప్లేట్లో దుప్పట్లు బకెట్లు గ్లాసులు బ్యాగులు స్వెటర్స్ వెంటనే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, భరత్ ప్రశాంత్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు, బాలరాజు మనోహర్, హాస్టల్ విద్యార్థులు క్రాంతి,ప్రతాప్,అనిల్‌కుమార్,సచిన్,కురుమూర్తి,మధు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక,గీత

నవతెలంగాణ-మహమ్మదాబాద్



బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్వైజర్లు రాధిక, గీత అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలు భాగంగా గాదిర్యాల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమన్నారు.అత్యంత సురక్షితం మీటిని మించిన పౌష్టికాహారం బిడ్డకు లేదన్నారు. పోత పాల కంటే తల్లిపాలు తాగే పిల్లలు బలంగా ఉంటాయన్నారు. తెలివిగా వ్యాధుల్ని జయించేవారిగా ఉంటారు. తల్లిపాలు తాగే శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు . కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ హాజీ అంగన్వాడీ టీచర్లు సవిత, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | ఆగస్టు 7, 2024 | www.navatelangana.com

సీజన్‌లో సాగునీరు విడుదల చేయండి



నవతెలంగాణ -పాన్‌గల్
మండలంలోని భీమా, కేఎల్ఐ కాలువలు పనులు త్వరగా పూర్తి చేసి ఈ సీజన్‌లో రైతులకు సాగు నీరు ఇవ్వాలంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు సోమవారం వినతి పత్రం అందజేసి నట్లు సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెండు కాలువల నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని కోరారు. భీమా, కేఎల్ఐ కాల్వలకు భూములిచ్చిన కొందరు పరిహారం తీసుకొని కాలువలను పూడ్చి వేశారన్నారు. సమస్యలన్నిటిని పరిష్కరించి ఈ సీజన్‌లో రైతులకు సాగునీరు ఇవ్వాలని మంత్రిని కోరారు. అందుకు ఆయన స్పందించి పెండింగ్ పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేస్తామని తెలిపారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం పార్టీ నాయకులు బాబు నాయక్, రవినాయక్, ధర్మన్న, శంకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ- పెబ్బేరు
పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఉపాధ్యాయురాలు లలితమ్మ, ఆశా జ్యోతిలను మంగళ వారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



అదే విధంగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు సుమతి, నర్సమ్మకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల విద్యాశాఖాధికారి జయరాములు, పాఠశాల హెడ్మాస్టర్ సుదర్శన్ నారాయణ, లలితమ్మ ఆశాజ్యోతి, సుమతి, నరసమ్మ, దుర్గాప్రసాద్, గాయత్రి, నాగలక్ష్మి, విద్యార్థులు

ఎడ్యుకేషన్ హబ్‌కు స్థలాన్ని గుర్తించండి

- తాసీల్దార్లను ఆదేశించిన కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి
వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలం గుర్తించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లతో ఎడ్యుకేషన్ హబ్ కొరకు స్థల గుర్తింపు, ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు ఒక్కో మండలంలో 25 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి అప్పగించాల్సిందిగ ఆదేశాలు వచ్చాయన్నారు. అందువల్ల అన్ని మండలాల పరిధిలో ప్రభుత్వ భూములు గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. వచ్చే వారం పదిహేను రోజుల్లో ధరణి ఫిర్యాదులు అన్ని పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆమోదించడమా, తిరస్కరించడమా జరగాలన్నారు. తిరస్కరిస్తే సరైన కారణాలు చూపించాలని సూచించారు.

రైస్ మిల్లులపై చర్యలు తీసుకోండి

ప్రభుత్వం నుండి వరి ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేసి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కనీసం ఒక్క ఏ.సి.కే బియ్యం అప్పగించని రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను కలెక్టర్ఆదేశించారు. ఫారం-1 నోటీసులు జారీ చేసినప్పటికీ రైస్ మిల్లర్ల నుండి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు. అందువల్ల రెవెన్యూ రికవరి యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవరిని ఉపేక్షించేది లేదని రేపటి నుండి చర్యలు మొదలు పెట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీవో పద్మావతి, సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.500 కోట్లతో విద్యాభివృద్ధి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి
వనపర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాదాపు రూ.500 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దళితవాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరు, ఖిల్లా ఘనపురం, మామిడిమాడ, పాఠశాలలతో పాటు దళితవాడ పాఠశాలను సైతం దత్తతకు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ పాఠశాలలను ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యనభ్యసించిన వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం దాదాపు 500 కోట్లు కేటాయించి అభివృద్ధి పరచనున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంగన్వాడి కేంద్రాలలో 3వ తరగతి వరకు విద్యనభ్యసించిన అనంతరం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో డిగ్రీ వరకు చదువుకునేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో విద్య వైద్యం నీటిపారుదలపై ప్రత్యేక దృష్టి సారించమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్లు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమ విద్యార్థి నాయకుడు ఉదయ్ కిరణ్

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-వనపర్తి రూరల్
తెలంగాణ మలి దశ ఉద్యమ విద్యార్థి నాయకుడు ఉదయ్ కిరణ్ చారి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. చిమ్మన గుంటపల్లి గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ చారి అంతిమయాత్రలో ఆయన పాల్గొని పార్థివదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచక్షణ కోల్పోయి తొందరపాటు నిర్ణయాల వల్ల యువత క్షణికావేశ నిర్ణయాల ద్వారా కుటుంబాలకు దూరం కావల్సి వస్తుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు తీరని వేదన ఉంటుందని యువత ఆత్మస్థైర్యంతో సమస్యలు ఎదుర్కోవాలని సూచించారు. అంతిమ యాత్రలో బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, జేఏసీ మాజీ చైర్మన్ వేణుగోపాల్, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూర్యవంశం గిరి, హేమంత్, రాము గ్రామ తదితరులు ఉన్నారు.

ఆలయంలో చోరీ

నవతెలంగాణ-ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణ శివారులోని చర్ల పరమేశ్వర స్వామి దేవాలయం లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. దుండగులు ఆలయంలోని గంటలు, శిఖరం కలశం ,పూజ సామాగ్రిని అపహరించినట్లు పూజారి కరి బసయ్య తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆలయాన్ని పరిశీలించారు. పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

రైతు బీమా దరఖాస్తు గడువు పొడిగింపు

ఆత్మకూరు: రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం బుధవారం వరకు గడువు పొడగించినట్లు ఆత్మకూరు వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

బతుకులు మారేనా..



- పదేండ్లలో చేనేత సహకార సంఘాల మూత
- ముడి సరుకు, మార్కెటింగ్ సౌకర్యం లేక కులవృత్తికి దూరమౌతున్న నేతన్నలు
- ప్రభుత్వాలు మారుతున్నా.. మారని చేనేత కార్మికుల బతుకులు
- నేడు జాతీయ చేనేత దినోత్సవం

తరతరాలుగా కులవృత్తినే నమ్ముకున్న నేతన్నలు బతుకులు దుర్భంగా మారాయి.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పట్టు చీరలు నేస్తున్న వారికి ప్రోత్సాహం లేక కుటుంబ పోషణ భారంగా మారంది.. కులవృత్తులను నమ్ముకున్న వారిని అన్ని విధాలా ఆదుకుంటామని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా వారి బతుకులు మాత్రం మారడం లేదు..

నవతెలంగాణ-అమరచింత
గద్వాల, కొత్తకోట, నారాయణపేట జెరీ పట్టుచీరలకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చినా వాటిని నేస్తున్న మా బతుకులు మాత్రం మారడం లేదని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వాలు చేయూత నివ్వక పోవడంతో నైపుణ్యం ఉన్నా మగ్గాలు విడిచి ఇతర పనులు చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని నేతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సొసైటీల ద్వారా ముడి సరకు అందజేయడంతో పాటు నేసిన చీరలను కొనుగోలు చేసేవని పది సంవత్సరాలుగా సంఘాలు మూతపడడంతో ముడి సరకులు, మార్కెటింగ్ సౌకర్యం లేక దళారులు (మాస్టర్ వీవర్స్) కింద పని చేయాల్సిన పరిస్థితి నెలకొందని నేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా అవి ఉమ్మడి జిల్లాలోని కార్మికుల దరి చేరలేవంటున్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో 2,782, వనపర్తి జిల్లాలో 417, నాగర్ కర్నూల్ జిల్లాలో 7 జియో ట్యాగ్ మగ్గాలు ఉన్నాయని చేనేత, జౌళిశాఖ ఉప సంచాలకులు గోవిందయ్య తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేతన్న బీమా పథకం కింద గద్వాల జిల్లా లో 6,207 మంది , వనపర్తి జిల్లాలో 884 మంది, నాగర్ కర్నూల్ జిల్లాలో 11 మంది చేనేత కార్మికులకు భీమా సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. నేతన్నకు త్రిఫ్ట్ ఫండ్ పథకం అమలౌతుందన్నారు. ఈ పథకం కింద ఆర్డీ1 ఖాతా ద్వారా కార్మికులు నెల నెలా జమ చేసిన డబ్బులకు ఆర్డీ 2 ఖాతా ద్వారా ప్రభుత్వం రెండింతలు జమ చేయనుంది. గద్వాల జిల్లాలో 7,106, వనపర్తి జిల్లాలో 1,027, నాగర్ కర్నూల్ జిల్లాలో 11 మంది చేనేత కార్మికులు త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా లబ్ధి పొందనున్నట్లు అధికారులు తెలిపారు. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడంతో సంఘాలన్నీ మూత పడి పోవడంతో మాస్టర్‌వీవర్స్ కింద కూలీగా పని చేయాల్సి వస్తోందని దీంతో వారు ఇచ్చే కూలీతో తమ కుటుంబాలు గడవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి సొసైటీలను పునరుద్ధరించి మా బతులకులు మారేలా చూడాలని చేనేత కార్మికులు కోరుతున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక

వనపర్తి జిల్లా అమరచింత పట్టణానికి చెందిన చేనేత కార్మికులు గాజుల వెంక టేష్, చిన్ని సీతారాములు, తిప్పడంపల్లికి చెందిన పెరుమాల సత్యన్న కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో నిర్వహించున్న కార్యక్రమంలో వారికి పురస్కారాలు అందజేసి సన్మానించనున్నట్లు అధికారులు తెలిపారు.

మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తనను కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక చేసి నందుకు సంతోషంగా ఉంది. చేనేత కార్మికులు తయారుచేసిన పట్టు వస్త్రా లకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. పట్టు, నూ లు, రంగులు తదితర ముడి సరుకులను సబ్సిడీ ద్వారా అందించి కార్మికులను ఆదుకోవాలి.

- చిన్ని సీతారాములు,
చేనేత కార్మికుడు అమరచింత

సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి



చేనేత వృత్తిని నమ్ముకొని గత 20 ఏళ్లుగా మగ్గంపై పట్టు చీరలు నేస్తూ జీవనం సాగిస్తున్నాం. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత పట్టుచీరలను తయారు చేస్తున్నందుకు ప్రభుత్వం తనను కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉంది. కానీ ప్రభుత్వ ప్రోత్సాహం లేక పోవడంతో అనేక మంది వృత్తిని వదులు కుంటున్నారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు సబ్సిడీ రుణాలను అందించి ఆదరించాలి. అలాగే ప్రభుత్వం రైతన్నలకు రుణాలను మాఫీ చేసినట్లే చేనేత కార్మికుల కూడా తీసుకున్న క్యాష్, క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలని కోరారు.

-గాజుల వెంకటేష్
చేనేత కార్మికుడు, అమరచింత

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఆయన సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఘనంగా జయంతి వేడుకలు



వనపర్తిలో నివాళులర్పిస్తున్న కలక్టర్, ఎమ్మెల్యే మేఘారెడ్డి, అధికారులు

నవతెలంగాణ- వనపర్తి
ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని కొనియాడారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని, ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, యం. నగేష్, డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు ఆచార్యజయ శంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన జయశంకర్ తెలంగాణ సాధన కోసం చేసిన కృషిని కొనియాడారు.

ఆత్మకూర్‌లో...

ఆత్మకూర్: మండల పరిషత్ కార్యాలయం లో అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుజాత, మండల పంచాయతీ అధికారి రాంరెడ్డి, సీఆర్పిలు సౌమ్య, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత: మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలోప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి తహసీల్దార్ బి. రమేష్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అమరచింత పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.నరసింహులు గౌడ్, చిన్న బాలరాజులు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ వి.మంగమ్మ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు నాగభూషణం గౌడ్, ఎస్.ఏ రాజు, నాయకులు అబ్రహం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకోలు తదితర గ్రామాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ అబ్రహాం లింకన్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి,ఆశా కార్యకర్తలు,గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో..



మదనాపురంలో..

వాయనాడ్ బాధితులకు అండగా నిలుద్దాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్‌రాములు



నవతెలంగాణ-మదనాపురం
కేరళలోని వాయనాడ్ వరద బాధితులకు అండగా నిలుద్దామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు అన్నారు. బాధితులకు చేయూతను అందించేందుకు మదనాపురం మండల కేంద్రములో మంగళవారం నిధుల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండ చరయలు విరిగి పడి వందలాది మంది మరణించడమే కాకుండా వరదలో ఎంతో మంది గల్లంతు కావడం విచార కరమన్నారు. సేకరించిన నిధులు బాధిత కుటుంబాలకు పార్టీ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోటకొండ చెన్నయ్య, చీర్ల ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, మండల విద్యార్థి సంఘం నాయకులు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

రేమద్దుల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో..



నవతెలంగాణ- పాన్‌గల్
కేరళ వరద బాధితుల కోసం పాన్‌గల్ మండలం రేమద్దుల గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిధులు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఎం బృందం ఇంటికి వెళ్లి రూ.11,870 సేకరించి వనపర్తి జిల్లా కమిటీకి పంపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ నాయకులు ఎం.వెంకటయ్య, జి.వెంకటయ్య, భగత్, ఆర్ . నిరంజన్, వి.భాస్కర్, ఎండి ఖాజా , బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చివరి ఇంటికి మిషన్ భగీరథ నీరు చేరాలి: కలెక్టర్

- స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం పరిశీలన

నవతెలంగాణ -వనపర్తి
స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగు నీరు హ్యాబిటేశన్ చివరి ఇంటి వరకు చేరేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బుగ్గపల్లి తాండా వద్ద 75యం.ఎల్.డి. సామర్థ్యంతో నిర్మితమైన నీటి శుద్ధి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. నీరు శుద్ధి చేస్తున్న పనితీరును పరిశీలించిన కలెక్టర్ నీటి క్లోరినేషన్ శాతం, పి.హెచ్ విలువలు పరిశీలించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవసరమైన తాగు నీరు ఎంత, మిషన్ భగీరథ ద్వారా ఒక రోజుకు శుద్ధి చేస్తున్న శుద్ధ జలం ఎంత, మార్గమధ్యలో వృధా అవుతున్న నీరు ఎంత అనే వివరాలను మిషన్ భగీరథ ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా లీకేజి ఫిర్యాదు వస్తె వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రోజుకు ఎంత నీరు వదలాలి అనేది నియంత్రించాలని సూచించారు. ట్రీట్మెంట్ ప్లాంట్‌కు విచ్చేసిన పాఠశాల విద్యార్థులకు నీరు ఎలా శుద్ధి అవుతుందో ఇంజనీర్లు ప్రయోగాత్మకంగా చూపించారు. పచ్చదనంలో భాగంగా అనంతరం అక్కడే ఆవరణలో మొక్కలు నాటారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఎస్. ఈ వెంకటరమణ, ఈ. ఈ మేఘా రెడ్డి, డిఈలు తదితరులు ఉన్నారు.

పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు

పాన్‌గల్: గ్రామాల్లో పారిశుధ్యం పనులపట్ల నిర్లక్ష్యం వహించొద్దని మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి పంచాయతీ అధికారులకు సూచించారు. మంగళవారం ఆమె మండలంలోని బండిపల్లి జమ్మా పూర్ వెంగలాయిపల్లి, కేతేపల్లి గ్రామాలను సంద ర్శించారు. బండపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద మురుగునీటిని పరిశీలించి గ్రామ కార్యదర్శి పై ఆగ్ర వ్యక్తం చేశారు. గ్రామాల్లో పరిశుద్ధంగా ఉంచాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని గ్రామ కార్యదర్శులను సూచించారు. వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు

తెల్లరాళ్లపల్లి తండాలో శ్రమదానం

స్వచ్ఛందనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంఘం, డివైఎఫ్ఐ, మహిళా సంఘాలు ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇండ్ల మధ్య ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మద, స్పెషల్ అధికారి సైదాబీగం, మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ, యువజన సంఘం నాయకురాలు సునీత, బాబు నాయక్, గిరిజన సంఘం నాయకులు సోమ్లా నాయక్, పారిశుధ్య కార్మికులు, ఆశ , అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

పెబ్బేరు: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని మున్సిపాల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి వచ్చే తాగునీటి ప్యూరిటీ పరిశీలించి, పక్కనే ఉన్న మహా భూపాల సముద్రంలోని వాటర్ లెవెల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. 1 వ వార్డులోని టాంక్ లను, శుభ్రం చేయించి తరచుగా టాంక్ లను శుభ్రం చేయాలని, తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. ఆదిశేషు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరాజ్ అహ్మద్, కౌన్సిలర్ సుమతీ ఎల్లయ్య, మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ భూరన్, స్కూల్ హెడ్ మాస్టర్ విష్ణు వర్ధన, వర్డ్ ఆఫీసర్లు శిరీష, రాములమ్మ, రుక్మిణీ, బాలీశ్వరమ్మ, ఉమావతి, సునీత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, అంగన్వాడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.







అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలో మారేపల్లి గ్రామానికి చెందిన ఎర్రమాసాని నరసింహ మంగళ వారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనోహర్ సతీమణి అన్నమ్మ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయన్ని అందించారు. ఆమెతోపాటు గ్రామస్తులు వున్నారు.

బాధితుని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన లేట్ల ప్రశాంత్ (అలియాస్) బాలమాషన్నను ఇటీవల యాక్సిడెంట్‌కు గురై ఎడమచేతి ఎముక విరగడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకొని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్ సేఫ్టీ ప్రెసి కరపత్రం విడుదల

నవతెలంగాణ-కందనూలు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కె.రాజేష్ రెడ్డి చేతుల మీదుగా రోడ్ సేఫ్టీ 2024 సంవత్సరపు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ సభ్యులను నిత్యం ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి మీలాంటివారు కార్యక్రమాలు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మీరు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రోడ్ సేఫ్టీ ప్రెసి ప్రెసిడెంట్ ఎ.వెంకటేష్, జిల్లా సెక్రెటరీ రాగి నర్సింహా రెడ్డి, జిల్లా అడ్వైజర్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా జయంట్ అడ్వైజర్ రాజు, జిల్లా జాయింట్ సెక్రటరీ షాకీర్, ఖాజా, జయసూర్య, శ్రీకాంత్, అజయ్ కుమార్, ప్రశాంత్, ముఖ్య సలహాదారుడు కావలి శీను తదితరులు పాల్గొన్నారు

సొంత నిధులతో అభివృద్ధి పనులు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని డిష్ పుల్లయ్య వాటర్ ప్లాంట్ ముందు ఉన్న ప్రధాన రహదారి పై గత కొంతకాలంగా పైప్‌లైన్ లీకేజ్ కావడంతో ప్రజలు ఇబ్బందిగా మరింది. మంగళవారం వార్డు కౌన్సిలర్స్ పి.శ్రీదే వి గౌతమ్ గౌడ్ తన సొంత నిధులతో పైప్‌లైన్ లీకేజీకి మరమ్మత్తు పనులను చేపట్టారు. పైప్‌లైన్ లీకేజీ సమస్యను చేయించడం సంతోషమని అందుకు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నెలనెలా జీతాలు వచ్చేలా చొరవ చూపాలి

- ఎమ్మెల్యేకి మొరపెట్టుకున్న గ్రామపంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-వెల్దండ

గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు నెలనెలా జీతాలు వచ్చేలా చొరవ చూపాలని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డికి మండల గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం మొరపెట్టుకున్నారు. మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేను కార్మికులు కలిసి జీతాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. నెలనెలా జీతాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మోడల్ పాఠశాలలో గత 12ఏళ్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీలు చేపట్టాలని మంగళవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని వారు వినతిలో పేర్కొన్నారు. అలాగే మోడల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఐకేపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ ఉద్యోగులు ఎమ్మెల్యేక తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం


- నాగర్‌కర్నూల్ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న టీచర్
- సీడీపీఓ అధికారి ఫోను స్విచ్ ఆఫ్



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా పని చేస్తున్న పానుగంటి శారదను గత కొన్ని రోజుల నుండి శారద భర్త ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉన్నాడని అధికారులపై ఒత్తిడి తెచ్చి అంగన్వాడీ సీడీపీఓ ద్వారా కొన్ని రోజుల్లో రెండు మెమోలు జారీ చేయడం జరిగిందని, మెమోలకు లికిత పూర్వకంగా జవాబు ఇచ్చినా గానీ తీసుకోకుండా సూపర్వైజర్, సీడీపీఓ లక్ష్మాపూర్ గ్రామ అధికార పార్టీ నాయకుల దగ్గరికి వెళ్లి నువ్వు కలిసి మాట్లాడుకో అని సూపర్వైజర్ శారదకు సూచించడం జరిగింది. నేనొక మహిళను స్థానిక నాయకుని దగ్గరికి పోయి నేను ఏమని మాట్లాడాలని శారద సూపర్వైజర్‌కి చెప్పడం జరిగింది. లేకపోతే మూడో నోటీస్ ఇచ్చి నిన్ను తొలగిస్తానని ప్రతిరోజు వేధింపులకు గురి చేస్తున్నారు. మానసికంగా కొన్ని రోజుల నుండి ఆవేదనలో ఉన్నది. స్థానిక నాయకులే కావాలని వేరే వారితో గత 5రోజుల క్రితం రాత్రి పూట తలుపులు విరగొట్టి అందులో ఉన్న నూనె ప్యాకెట్లు దొంగిలించడం జరిగింది. చోరీ జరిగినప్పుడు శారద అనే అంగన్వాడీ టీచర్ తన తల్లిగారింటికి వెళ్లడం జరిగినది. చోరీ గురించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. నూనె ప్యాకెట్లు తనే తీసుకపోయినా అనే విధంగా అధికారులు మళ్లీ నామీద నింద మోపడం జరుగుచున్నది. చోరీ జరిగిన దాని గురించి ఇంతవరకు పురోగతి లేకపోవడంతో రాత్రి శారద క్రిమిసాహారక మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగిందని, విషయం తన భర్త పసిగట్టి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఒక దళిత మహిళ అయినా శారదను అధికారులు గానీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ చిన్న ఉద్యోగుల మీద ఇలాంటి కక్షపూరిత ధోరణి అవలంభించడం ఏమాత్రం సహజసం కాదని, ఈ విషయాన్ని జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలిసి సీడీపీఓను సస్పెండ్ చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అతని కుమారుని మీద వేధింపులకు గురిచేసిన వారి మీదా అట్రాసిటీ కేస్ నమోదు చేయాలని దళిత సంఘాలు అధికారులను కలవడం జరుగుతున్నది. అంగన్వాడీ టీచర్ భర్త శ్రీనివాసులు నా కుటుంబానికి ఏమన్నా అయినా పూర్తి బాధ్యత స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూపర్వైజర్, సీడీపీఓ పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని బాధితురాలు భర్త శ్రీను కోరారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న అంగన్వాడీ టీచర్ శారదను పరామర్శించి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నస్థాయి ఉద్యోగుల పట్ల ఒత్తిళ్లను మానుకొని ప్రజా సమస్యలపై అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజా పాలన దరఖాస్తుల సవరణలు పూర్తిచేయాలి : జడ్పీ సీఈఓ



నవతెలంగాణ-వెల్దండ

ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల సవరణలు వేగవంతంగా పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ శ్రీదేవసేన అన్నారు. మంగళ వారం వెల్దండలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ.. ఉచిత కరెంటు పథకం అమలు కాని వారు, సిలిండర్ సబ్సిడీ అందనీ వారు వెంటనే ప్రజా పాలన దరఖాస్తు, కరెంట్ బిల్, గ్యాస్ కనెక్షన్ నెంబర్లతో ప్రజా పాలన దరఖాస్తుల సవరణలు చేయించాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తులు సవరించి మీ యొక్క పేరిట ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ అమలా ఏవిధంగా దరఖాస్తు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఖాజా నాజీమ్ అలీ, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

అధికారికంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



కందనూలు..

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అధికారులు, తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహిస్తోందన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ వేడుకలలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అందించిన ఆశయాలను కొనసాగిద్దామని సీఎల్ఆర్ విద్యా సంస్థ ఆర్‌జీ.రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా సిఎల్ఆర్ విద్యాసంస్థలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో విద్యాసంస్థ ప్రిన్సిపాల్స్ మర్యాద ప్రకాష్‌రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని డిపో మేనేజర్ సయ్యద్ అబ్దుల్ వాసే అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని మద్యం గోదాంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మద్యం గోదాం సూపర్వైజర్లు శివకు మార్, మధు, విజయ లక్ష్మి, ఎక్సైజ్ ఎస్ఐ బాలేశ్వరి, సిబ్బంది రమేష్, ప్రశాంతి, హమాలి నాయకులు మధు, గురువు, నాగయ్య, ఆంజనేయులు, శేఖర్ కిరణ్, నింజు, జంగయ్య పాల్గొన్నారు.

వెల్దండ : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం వారానికో సారి ఉపవాస దీక్ష చేపట్టిన ఆదర్శప్రాయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే మండల పరిధిలోని కొట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకలకు మండల విద్యాధికారి శంకర్ నాయక్ హాజరైన నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో జడ్పీ సీఈఓ శ్రీదేవసేన, మండల ప్రత్యేక అధికారి కాజా నజీమ్ అలీ, ఎంపీడీవో సత్యపాల్ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రేమకుమారి, ఉపాధ్యాయులు రామారావు, చెన్న కేశవ, ప్రభావతి, సరిత, సీర్పీ ఆంజనేయులు ఉన్నారు.



తెలకపల్లి..

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలో మంగళ వారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ ఛైర్మన్ వంగూరి జయశంకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు దన్నోజు ఆనంద్ చారి, కోశాధికారి మహేష్, సలహాదారులు సతీష్, మహిళా సభ్యురాలు మేరీ, ట్రస్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వంగూరు : ప్రొఫెసర్ జయశంకర్ 90వ జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని ఉప్పల్‌పహాడ్ గ్రామంలో గ్రామ యువజన నాయకుడు కంకణాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దుర్గాప్రసాద్, కానుగుల జంగయ్య, యాదగిరి చారి, జగన్మోహన్ చారి, రమేష్ బాబు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి..



తిమ్మాజిపేట..



వెల్దండ..



నాగర్‌కర్నూల్..



వంగూరు..

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : మంత్రి



కోడేరు..



అచ్చంపేట..

నవతెలంగాణ-కోడేరు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాజాపూర్‌లో నిర్వహించిన స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. పర్యావరణం పచ్చదనంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు సహకరించాలన్నారు. అనంతరం గ్రామంలోని పలువురు కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు, మండల తహసిల్దార్ విజయకుమార్, ఆర్ఐ జమ్ములయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందనూలు : రెండవరోజు తాగునీటి వనరుల దగ్గర శుభ్రం చేయుట, క్లోరినేషన్, టెస్టింగ్ పనులను పర్యవేక్షించుటకు కలెక్టర్ బాదావత్ సంతోష్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీటిని పట్టణంలోని ప్రతి ఇంటికి చేరేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 25వ వార్డు మార్కెట్ యార్డులో నిర్మితమైన నీటి ట్యాంక్‌ను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ట్యాంక్ ఎక్కి పరిశీలించిన కలెక్టర్ నీటి క్లోరినేషన్ శాతం, నీటి స్వచ్ఛత విలువలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, కో-ఆపరేటివ్ ఛైర్మన్ బండారు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

అచ్చంపేట : పరిసరాలను పరిశుభ్రం చేసి అచ్చంపేటను పరిశుభ్రంగా ఉంచాలని పట్టణంలోని ప్రముఖులకు వ్యాపారస్తులకు ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. స్వచ్ఛధనం పచ్చదనంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 14 వార్డులో మురికి కాలువల శుభ్రతను పరిశీలించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం - పరిశుభ్రత మెరుగుపరచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పచ్చదనం - స్వచ్ఛధనంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. మల్లంకుంట చెరువును పరిశీలించి కొద్ది రోజుల్లో మల్లంకుంట చెరువు పనులను ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ గార్ల పట్టి శ్రీనివాసులు, కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్లు గౌరీ శంకర్, నాయకులు పాల్గొన్నారు.

వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు ప్రాణవాయునందిద్దామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం నిర్వహించారు. ఆయన హాజరై పాఠశాల ఆవరణలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, నాయకులు యెన్నం, భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, వెంకటయ్య యాదవ్, అలీ, ఎర్ర శీను, గోపాల్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ, రాజశేఖర్, రాజు, రషీద్, కడు రామ్, తమేష్ యాదవ్, పురుషోత్తం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : స్వచ్ఛందంగా పాల్గొందాం పచ్చదనాన్ని సాధించుదాం.. అంటూ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవులు ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, నాయకులు, వెంకటరెడ్డి, ఖదీర్ ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగంగా 11వ వార్డులో రెండవరోజు కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరం మొక్కలను నాటి సంరక్షించడం వల్ల అనేక రోగాలను నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాధ, వార్డ్ ఆఫీసర్ మొగులాలి, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ..



బల్మూరు..



కొల్లాపూర్ రూరల్..

పెంట్లవెల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారి, వంట సిబ్బందిపై వేటు

నవ తెలంగాణ-కందనూలు

పెంట్లవెల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గత రెండు రోజులుగా విద్యార్థినిల అస్వస్థత ఘటనకు బాధ్యులైన ప్రత్యేక అధికారి, వంట మనుషులపై కలెక్టర్ బాదావత్ సంతోష్ చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని వివిధ రకాల గురుకులాలు, కేజీబీవీల్లో పనిచేసే సిబ్బంది, విధి నిర్వహణల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం జరిగిన సంఘటనలో విద్యార్థినిలకు అందించే ఆహార విషయంలో పాఠశాల ప్రత్యేక అధికారి(ప్రిన్సిపాల్) ఏం.స్వప్న, వంట మనుషుల నిర్లక్ష్యమే కారణమని తేల్చారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేజీబీవీ ప్రత్యేక అధికారి, వంట సిబ్బందిపై కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ప్రత్యేకాధికారి ఎం.స్వప్న, వంట సిబ్బంది ఎం.కృష్ణమ్మ, కే.రాణి, వి.రాధమ్మ, డి.అలివేలులను కాంట్రాక్టు ఉద్యోగం నుంచి తొలగిస్తూ డీఈవో గోవిందరాజులు ఉత్తర్వులు జారీచేశారు. విద్యాలయంలో పెంట్లవెల్లి కేజీబీవీలో హిందీ సీఆర్‌టీగా పని చేస్తున్న సలహే బేగంకు ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గద్దర్‌కు ఘన నివాళి..

వెల్దండ : ఉద్యమ నాయకులు యుద్ధనౌక గద్దర్ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి పక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మండల నాయకులు భూపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, అలీ, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్ని పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీలో పలు ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శివవర్మ, పట్టణ కార్యదర్శి ఎండి.సలీం మాట్లాడుతూ కొల్లాపూర్ బస్టాండ్ చౌరస్తాలో మురుగు రోడ్లపైకి వస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు బస్టాండ్ పరిసర ప్రాంతాలను సందర్శించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజు, కార్తీక్, మధు, భైరవ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మహిళ మృతి..

నవతెలంగాణ-ఊరుకొండ

ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుండగా గుండెపోటు వచ్చి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తిమ్మన్నపల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరణ ప్రకారం.. మంగళ వారం మండల పరిధిలోని తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన పాతర్ల చంద్రమ్మ (62) బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కి జడ్చర్ల ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలో మిడ్జిల్ మండలం బోయిన్ పల్లి గ్రామ సమీపంలోకి వెళ్ళగానే గుండెపోటు వచ్చి చంద్రమ్మ మృతి చెందినట్లు ఆర్టీసీ సిబ్బంది గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో బాధిత కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరు కొని, మృతురాలిని తిమ్మన్నపల్లి గ్రామానికి తీసుకొచ్చినట్లు తెలిపారు. మృతురాలికి ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు తెలిపారు.

కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరణ



వంగూరు..



ఉప్పునుంతల..



కోడేరు..

నవతెలంగాణ -వంగూరు

కేరళ రాష్ట్రంలోనీ వయనాడ్‌లో వరదలు వచ్చి కొండ చర్యలు విరిగిపడి మరణించిన వారి కుటుంబాలకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు మండల కేంద్రంలో సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కార్యదర్శి బి.బాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సత్యనారాయణ, భీమరాజు, పాల్గొన్నారు.

ఉప్పునుంతల : కేరళ రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా కొండ చర్యలు విరిగిపడి గ్రామాలకు గ్రామాలే నిర్వాసితులైన ప్రజలకు ఆర్థిక విరాళాలు సేకరించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఆలూరి రాములు, పానుగంటి చిన్న రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వయనాడ్ బాధితులకు సహకారంగా ఉండేందుకు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, వి.రాజేష్, ఆది భాస్కర్ పాల్గొన్నారు.

చేతబడి అవతారమెత్తిన అడ్వకేట్..

- ఊరుకొండలో హాట్ టాపిక్ గా మారిన వైనం.



ఊరుకొండ : కంప్యూటర్ యుగంలో.. ఎల్ఎల్‌బీ ఉన్న చదువు చదివి కూడా తనకు తమ ఊరి వారు చేతబడి చేసి పాడి ఆవులను చంపారని.. పంట పండకుండా వ్యవసాయ పొలంలో చేతబడి చేయించారని అనుమానంతో ఆదివారం అమా వాస్య రోజు రాత్రి ఊరుకొండ గ్రామానికి చెందిన వంగ అంజనమ్మ ఇంటిపై అదే గ్రామానికి చెందిన కుడుముల రంగారెడ్డి కుమారుడు న్యాయవాది కుడు ముల రాజశేఖర్ రెడ్డి చేతబడి చేయించుకొని వచ్చిన వివిధ రకాల మత్తు పదా ర్థాలను, విభూదిని చల్లాడని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి ముందు ఉన్న వారి కార్లపై, స్కూటీ పైన, ఇంట్లో ఆడవారిపై, పిల్లలపై చల్లి పారిపోతుండగా అంజనమ్మ కుమారుడు మరి కొంతమంది గ్రామ యువ కులు పట్టుకునేందుకు వెంబడించగా వారి పొలం వద్ద ఉన్న ఇంటి వద్ద పట్టుబ డ్డాడు. ఎందుకు మా ఇంటిపై, మాపై ఏదో చల్లి వస్తున్నావని అడుగగా.. మీరు మా పాడి ఆవులకు, పల్లి పంట పండకుండా మా వ్యవసాయ పొలానికి చేతబడి చేశారు కాబట్టే.. నేను కూడా చేతబడి చేసిన వివిధ రకాల పదార్థాలను మీ ఇంటి పై చల్లానని.. మీ అందరిని చేతబడి చేసి చంపుతామని బెదిరింపులకు పాల్పడినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మీ కుటుంబం మొత్తాన్ని చేతబడి చేసి చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడిన వీడియో వైరల్‌గా మారింది. ఈ సంఘటనపై సోమవారం పోలీస్ స్టేషన్‌లో వంగ అంజనమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఊరుకొండ ఎస్సై వీరబాబును వివరణ కోరగా.. ప్రస్తుత కంప్యూటర్ సమాజంలో చేతబడులు, మూఢనమ్మకా లు అనేవి లేవని ఎస్సై తెలిపారు.

దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారిని సస్పెండ్ చేయాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

గత నెల 24న షాద్‌నగర్ అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత మహిళ సునీత పై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్న విషయంలో కొల్లాపూర్ మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేవీపీఎస్ ఉపాధ్యక్షుడు బత్తిని రాజు మాట్లాడుతూ షాద్‌నగర్ అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత మహిళ సునీతను గత నెల 24వ తేదీన దొంగతనం చేసిందనె నెపంతో నాగేందర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్లి చిత్రహింసలకు గురిచేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఎస్సై రామ్ రెడ్డి ని అతనితోపాటు నలుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగ సర్వీస్ నుంచి తొలగించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని సునీత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు సంజీవ్, సాయి కుమార్, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

బల్మూరు : షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో దళిత మహిళ సునీత కుమారుడుపైన థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివ కుమార్ డిమాండ్ చేశారు. బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో ఎస్సీ కమిటీ హాలు దగ్గర నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు చింత గంగయ్య కార్తీక్ సంతోష్ మల్లేష్ కరే సంతోష్ సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చింత భాస్కర్ నాగయ్య పాల్గొన్నారు.





సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - మక్తల్

వివిధ మండలాలకు చెందిన బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను మక్తల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు. నర్వ, మాగనూర్, మక్తల్ మండలాలకు చెందిన అయిదు మందికి చెక్కులను అందించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణానికి మంజూరైన వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి మంగళవారం ఎమ్మెల్యే భూములను పరిశీలించారు. భూములను పరిశీలించి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం సంగంబండ రిజర్వాయర్ రెండవ లిఫ్ట్ ఓపెన్ కెనాల్‌లను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, రవికుమార్, వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- మక్తల్ ఎస్ఐ 2 ఆచారి



నవతెలంగాణ - మక్తల్

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని మక్తల్ ఎస్ఐ -2 ఆచారి హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం లిమక్తల్ టౌన్ లో, సమస్యాత్మక గ్రామమైన జక్లేర్ లోలి మక్తల్ పోలీసులు, కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక శక్తులు, అల్లరి మూకల నుంచి ప్రజలకు రక్షణ కల్పించడానికి, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని,ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతో పాటు గ్రామాలు పట్టణాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిత్యం కృషి చేస్తుందన్నారు. మక్తల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సంఘటన స్థలానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ చేరుకొని పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏరియాపై అవగాహన కొరకు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, ఆర్ఏఎఫ్ సీఐ లు రోషన్, రాజు, మక్తల్ పోలీసులు, ఆర్ఏఎఫ్ ఫోర్స్ తది తరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జీచే విచరణ చేపట్టాలి : బీఎస్పీ



నవతెలంగాణ - మాగనూర్

షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ పేరుతో పోలీసులు జరిపిన చిత్రహింస పై న్యాయవిచరణ జరపాలని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జీ పాలెం వెంకటయ్య అన్నారు. మంగళ వారం బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ నగర్‌లో నివసిస్తున్న సునీత అనే దళిత మహిళను దొంగతనం చేసిందనె నేపంతో థర్డ్ డిగ్రీ పేరున ఆమెపై జరిపిన చిత్రహింస సరైంది కాదు సునీత తన కాళ్లకు ఆపరేషన్ అయిందని చెప్పిన కూడా వినకుండా ఆమెపై విచక్షణ రహితంగా కొట్టి హింసించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జీచే న్యాయ విచారణ జరిపి సునీత కుటుంబాన్ని ప్రభు త్వం పరంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీఎస్పీ నారాయణపేట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు పరశురాం, నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలో మంగళవారం జిల్లాలోని ఆయా మండలాల్లోని అభాగ్యులు తమ అవసరాలకు సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులను కలిసి తమ ఆర్థిక ఇబ్బందులను తెలిపారు. స్పందించిన టీం సభ్యులు ఆర్థికసాయం అందజేశారు. ఆర్.దీప్తి తండ్రి ఆర్.మోహన్ కొంకల గ్రామంకు చెందిన అమ్మాయి ప్రస్తుతం బీఎస్సీ నర్సింగ్ థర్డ్ ఇయర్ హైదరాబాద్ లోని మణికొండ కాలేజీలో చదువుతోంది. థర్డ్ ఇయర్ ఫీజు రూ. 35 వేలు కట్టవలసి ఉన్నదని, ఫీజు కట్టేందుకు ప్రస్తుతం ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉందని అమ్మాయి తండ్రి అయిన ఆర్.మోహన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులను సంప్రదించగా విద్యార్థినికి రూ. 35 వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా ఉమామహేశ్వరి తండ్రి వెంకటేష్ ధరూర్ మెట్టు గద్వాల్ అమ్మాయికు చిన్నప్పటి నుంచి టైప్ వన్ డయాబెటిస్‌తో బాధపడుతూ ఉన్నదని, గత కరోనా టైంలో ఆ సమస్య ఇంకా తీవ్రమై ప్రస్తుతం అమ్మాయి ఇన్సులిన్ తీసుకునే స్టేజ్ లో ఉన్నదని, అమ్మాయి వైద్య చికిత్సల నిమిత్తమై ప్రతినెల రూ.4000లు హాస్పిటల్ మందుల ఖర్చులు అవుతున్నాయని, తను తన భార్య ఇద్దరు కలిసి ఇంటింటికీ తిరిగి చీపురు పొరకలు అమ్ముకుని జీవిస్తున్నామని తెలిపారు. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తమై ఖర్చు చేసే పరిస్థితి లేదని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీంను సహాయం కోరగా వారికి రూ. 32141లు గద్వాల సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు అందజేశారు.

విద్యార్థులకు మానసిక సంసిద్ధత అవసరం

- జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేరు రాణి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు మానసికంగా సంసిద్ధంగా ఉంటే బోధన భ్యసన ప్రక్రియ సమర్థవంతంగా జరుగుతుందని జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేరు రాణి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్లో జరిగిన రెండు రోజుల హరివిల్లు- జాయ్ ఫుల్ లర్నింగ్ జిల్లా స్థాయి శిక్షణ సమావేశం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అన్ని మండలాల నుంచి హాజరైన మండల రిసోర్స్ పర్సన్ లకు, డిస్టిక్ రిసోర్స్ పర్సన్ కుల్దీప్ నయ్యర్ , రవీంద్ర కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రతిరోజు 30 నిమిషాల పాటు హరివిల్లు కార్యక్రమాలు జరగాలని సూచించారు. సంసిద్ధత కథలు, కృత్యాలు, సమన్వయ కృత్యాలు భావవ్యక్తీకరణ తదితర అంశాలు చేపట్టాలన్నారు . శిక్షణ పొందిన మండల రిసోర్సెస్ , ఈ గురు , శనివారాలలో జరిగే మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరికీ హరివిల్లు పై శిక్షణ ఇవ్వనున్నారని పేర్కొన్నారు. సోమవారం అనగా 11. 8.2024 నుంచి కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా విద్య సమన్వయ అధికారి తెలిపారు.

పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన

నవతెలంగాణ - మగనూర్

మాగనూరు మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10:00 గంటలకు మాగనూర్ గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో సోయాబీన్ ,బత్తాయి తోటలో చీడ పీడలు, సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తలు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతు సోదరులు ఈ కార్యక్రమంలో తప్పకుండ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు, మండల రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం ..

మాగనూర్ : మండలంలోని నేరడగం గ్రామంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతి నిధి శంకరోల్ల రవికుమార్ దివ్యాంగురాలికి ఆర్థిక సహాయం అంది ంచారు. నేరడగం గ్రామంలో దివ్యాంగురాలైన వడ్డే వెంకటమ్మ వారి ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో భారీ నష్టం వాటిల్లింది. దీంతో బాధిత కుటుంబానికి లక్షన్నర నగదుతో పాటు దుస్తులు, ఇతర వస్తువులు కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న బీసీ అధికార ప్రతినిధి శంకరరోళ్ల రవికుమార్ తనవంతు సహాయంగా రూ.5000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మంజు నాథ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కనకరాజు, భూత్ అధ్యక్షులు వినోద్, చంద్రశేఖర్ రెడ్డి, మక్తల్ భజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ భీమేష్, క్రిష్టప్ప పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం ప్రొఫెసర్ జయశంకర్

- అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్
- ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



నారాయణపేటలో..

నవతెలంగాణ - నారాయణపేట

అందరికీ ఆదర్శం ప్రొఫెసర్ జయశంకర్ అని అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల యాస, బాషా, సంస్కృతులు, జీవన విధానం పై పూర్తి అవగాహన ఉన్న జయ శంకర్ సార్ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశారని పేర్కొన్నారు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ప్రసంగాలు చేశారని అన్నారు. జయ శంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో సకల జను లను భాగస్వామ్యం చేయడానికి 'తెలంగాణ భావజాల వ్యాప్తి, ప్రజా ఆందోళనలు, రాజకీయ ప్రక్రియ'లకు ప్రొఫె సర్ జయశంకర్ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తన జీవితాన్ని తెలంగాణ ప్రజాశ్రేయస్సు కోసమే వెచ్చించి, హక్కుల ఉద్యమాలతో మమేకమై, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంను సాధిం చడంలో ఆయన కృషి ఉందన్నారు. తద్వారా ఏర్పడిన ప్రత్యే క తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు నీళ్లు, నిధులు, నియా మకాలు అందుతున్నాయని అదనపు ఎస్పీ ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన దానిని ఎలా అభివృద్ధి చేసుకోవాలో అనీ జయశంకర్ కలలు కన్నారో దానిని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో మనమందరం భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, ఆర్ఐ నర్సిం హ, ఆర్ఎస్ఐ శివశంకర్, అర్ముడు రిజర్వ్ పోలీస్, డీపీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమీల్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు, నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జయ శంకర్ తన విద్యార్థి దశ నుండే ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ఎన్నో విధాలుగా కృషి చేసిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ వారు కోరుకున్న బంగారు తెలంగాణ దిశగా ప్రయాణించే విధంగా యువత ప్రాతినిధ్య వహించాలని కోరారు. అలాగే మండలంలోని ప్రభు త్వ, బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, ప్రైవేటు పాఠశాల ఆక్స్ఫర్డ్, నోబుల్ టాలెంట్, రెయిన్బో, రిషి హై స్కూల్, భా రతి, పిసిఎంజిల్స్, శ్రీవాణి హై స్కూల్, నోబుల్ టాలెంట్, గౌతమ్ మోడల్ హై స్కూల్, వెంకట సాయి హై స్కూల్, పా ఠశాల మండల పరిధిలోని పలు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, శాఖలకు సంబంధించిన అధికారులు, అధికారిక బృందం, జయ శంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, జూనియర్ అసిస్టెంట్ చరణ్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, కంప్యూటర్ రవి, శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వల్లంపల్లి , పులిమామిడి , బిజ్వా ర్ తదితర గ్రామలలో జయశంకర్ చిత్రపటాన్ని పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహాను భావుడు ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. ఆయా కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో ధనంజయగౌడ్ , మాజీ వైఫ్ ఎంపీపీ ఎలా గౌడ్ , పులి మామిడి గ్రామ మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ , అంగ న్వాడీ టీచర్, ఆశా వర్కర్స్ , బిజ్వార్ గ్రామ పాఠశాల ప్రధానో పాధ్యాయులు మహేష్ కుమార్, ఉపాధ్యాయుల బృందం కిషోర్ కుమార్, గోపాల్ , నాగరాజు , హర్షత్ , నరేష్ , శేఖర్,రమేష్, మనోహర్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల సాధనకు అందరం కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మక్తల్ పట్టణంలోని తన నివాసంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఏర్పాటులో జయశంకర్ కృషి ఎనలేనిదని, రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.



మక్తల్‌లో..



ఊట్కూర్‌లో..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మండల ప్రత్యేక అధికారి జీవరత్నం



నవ తెలంగాణ - ఊట్కూర్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మండల పరిధిలోని వల్లంపల్లి , పగిడిమారి, ఓబ్లా పూర్ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని సూచించారు. తాగునీటి సమస్య ఏర్పడకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికీ అప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. మురికి కాల్వ శుభ్రం చేసే విధానాన్ని పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్ మహిళా సంఘాల సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి..

ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని కొల్లూరు గ్రామ ప్రత్యేక అధికారి గీత అన్నారు. మంగళవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం భాగంగా గ్రామంలో రోడ్లపై నిలువ ఉన్న వర్షపు నీరు, మురుగు, కాలువలను శుభ్రం చేయించారు. మంచినీటిని క్లోరినేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ఏఎన్ఎం, ఆశావర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలి : బీ.గోపాలం



నవతెలంగాణ - మరికల్

అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలి మరికల్ మండల పరిధిలోని కన్మనూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ.మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి విజయ్ కాంతురావు, ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో కన్మనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 14 ,17 సంవత్సరాల లోపు బాలబాలికలకు రెండు కిలో మీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి మెమెంటోలు,మెడల్స్‌ను అందజేశారు. ముందుగా ఈ పోటీలను పాఠశాల జీహెచ్ఎం బాలనారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.గోపాలం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీ.గోపాలం మాటాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్టామినాగల క్రీడా ఆణిముత్యాలను వెలికితీసేందుకు, ప్రతి పాఠశాలలో సైకలింగ్ పోటీలను సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని, సైకిల్ తొక్కడంతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఉల్లాసం ,శారీరక దృఢత్వం, జ్ఞాపక శక్తి పెరుగుతుందని తెలిపారు.ఈ పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన వారిని ఈ నెల చివరి వారంలో వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని అన్నారు. పల్లవి, గా యత్రీ, మ మత ,శివాని, క్రాంతి,సాయికిరణ్ ,గణేష్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ రవికుమార్, ప్రత్యేక అధికారి మురళీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, పాఠశాల మాజీ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, హనుమంతు, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుహాసిని, కళావతి ,సుమలత,పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువుకు శ్రేష్ఠం : సీడీపీఓ

నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాసం, తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ ప్రాజెక్టు అధికారి సీడీపీఓ సరోజినీ ఆధ్వర్యంలో అక్షర అభ్యాసం, తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అరవింద్, మరికల్ గ్రామ పంచా యతీ సెక్రెటరీ శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐ సీడీ ఎస్ మరికల్ మండల సూపర్ వైజర్ మహేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ, భారతమ్మ, పుష్ప, బాలమణి, లక్ష్మీదేవి, శైలజ, హైమావతి, లక్ష్మమ్మ, సుమిత్ర, పుష్ప, బాలమ్మ, ఆయాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, గర్భిణులు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ - నారాయణపేట

మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ దగ్గర తేదీ 4-8-24 రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మొగల్ మడక గ్రామవాసులు పాపరాజు, మొగులప్ప, వెంకటప్ప మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, దామరగిద్ద పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, దామరగిద్ద మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్ వారి కుటుంబాలను పరామర్శించి, పార్థీవ దేహాలకు నివాళులర్పించారు. అనంతరం శివకుమార్ రెడ్డి ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళలా అండగా ఉంటుందని అన్నారు. చనిపోయిన వారి పిల్లలకు పై చదువుల కోసం సహాయం చేస్తామని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేటట్లు సహాయం చేస్తామని తెలిపారు.

పీఆర్‌టీయూ టీఎస్ ..

మండల అధ్యక్షుడిగా బాల్‌రామ్



నవతెలంగాణ- మాగనూర్

పీఆర్‌టీయూ టీఎస్ మాగనూరు మండల అధ్యక్షుడిగా బాల్‌రామ్ ఎన్నికయ్యారు. గతంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించిన నరేందర్ ఇటీవల జరిగిన పదోన్నతుల్లో భాగంగా కృష్ణ మండలంలో పోస్టింగ్ పొందడంతో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర శాఖ నియ మాల ప్రకారం మాగ నూరు మండలంలో అసోసియేట్ అధ్యక్షుడిగా నిర్వహి స్తున్న బాధ్యతలు నిర్వహిస్తున్న బాల్‌రామ్‌ని పీఆర్‌టీయూ టీఎస్ మాగనూరు మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసులు (తెలుగు పండిత్ ఉజ్జల్లి) అసోసియేట్ అధ్యక్షుడిగా పి.శ్రీనివాసులు (ఎస్జీటీ పుంజనూరు) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు తిరు పతి , మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, రాష్ట్ర కార్యదర్శి నరసింహ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు దీప , మండల కార్యదర్శి డేవిస్, మాజీ మండల అధ్య క్షులు పి నరేందర్, మండల ఉపాధ్యాయులు శంకరాచార్యుల , మురళీధర్ రెడ్డి, విశాలాక్షి , పరమేశ్వరి, పావని, లక్ష్మీ ,వినోద్, వెంకటయ్య, లక్ష్మణ్, రాజు నా యక్, సాయిబాబా, చంద్రశేఖర్ , హుస్సేన్, నాగేష్ , సీఆర్‌పీ ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా అందించాలి

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెంటనే రైతు భరోసాను అందించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గావస్తున్న ఇప్పటిదాకా పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. రుణమాఫీతో పాటు రైతు భరోసాను కూడా ఇస్తామని ఇచ్చిన హామీని మర్చిపోవద్దని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఇస్తామన్న పెట్టుబడి సహాయం కింద రైతు భరోసాను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, రంగస్వామి, వెంకట రాములు, గోపాల్, సర్వేశ్, జమ్మన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల.. స్క్రూటీన్ని ప్రారంభించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎల్.ఆర్.ఎస్(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటీన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ కింద మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల మొత్తం సంఖ్య, ఏర్పాటు చేసిన బృందాల సంఖ్య, వాటి విభజన విధానం, అవసరమైన సిబ్బంది సంఖ్య దరఖాస్తులను ఎలా వర్గీకరించారో అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన బృందా లకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగు తందని అన్నారు. ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఆన్లైన్లో దరఖాస్తుల పరిశీలన కోసం అధికారులకు లాగిన్ ఐడీలను అందిస్తారని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అనంతరం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలలోచేపడుతున్న వివరాలను మున్సిపల్ వారీగా అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, ఎ.ఓ వీరభద్రప్ప, ఇరిగేషన్ ఈఈ. శ్రీనివాస్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్పై శ్రద్ధ తీసుకోవాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలం నుంచి కనీసం మూడు ఆవిష్కరణలు నమోదయ్యే విధంగా అన్ని మండల విద్యాధికారులు,ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు/ ప్రిన్సిపాల్స్ , జూనియర్ డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్స్ అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాల్సిందిగా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గ్రామీణ ఆవిష్కరణ , వ్యవస్థాపకతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, తమ ఆలో చన లతో సరికొత్త ఆవిష్కరణలు తయారు చేసే ప్రజలను అందరికీ పరిచయం చేస్తూ, ఆవిష్కరణలను ఆగస్టు 15న ప్రదర్శించే అవకాశాన్ని అందిస్తుందనీ అన్నారు. జిల్లానుంచి ఇప్పటి వరకు రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చి నందున అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించి కనీసం మండలం నుంచి మూడు ఆవిష్కరణలు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆవిష్కర్తలు తమ ఎంట్రీలను సమర్పించే సమ యాన్ని ఈ నెల 10 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తు ప్రక్రియ చాలా సులువుగా ఉంటుం దని, ఆవిష్కర్తలు వాట్సాప్ ద్వారా 9100678543 కు తన దరఖాస్తులను సమర్పించవచ్చునని పేర్కొన్నారు. పేరు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణపై 100 పదాల వివరణ, 4 అధిక రిజల్యూషన్ చిత్రాలు, రెండు వీడియోలు (2 నిమిషాలలోపు) ఉండేలా పంపించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబం ధించిన పూర్తి సమాచారం సందేహాలకు ఇన్నోవేషన్ కో ఆర్డినేటర్ నెంబర్ 9542746720 కు సంప్రదించాలని సూచించారు.

కళ్యాణలక్ష్మీ, షాదీమూరక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కళ్యాణి లక్ష్మీ/ షాదీమూరక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి గట్టు మండలం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు . గట్టు మండలంలోని వివిధ గ్రామాల చెందిన 197మంది కి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ, షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్నుగత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ మొట్టమొదటిగా గట్టు మండలంలోని పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో మరింత అభివృద్ధి చేసుకునే విధ ంగా తనవంతు కృషి చేస్తా నన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. ర్యాలంపాడు రిజర్వాయర్లు, గట్టు ఎత్తిపోతల పథకం 60 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మిలిగిన 40 శాతం పనులు పూర్తి చేసుకునే విధంగా కృషిచేసి గట్టు మండల రైతాంగానికి చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళలు కళ్యాణ లక్ష్మీ, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, సింగల్ విండో డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, రామాం జనేయులు, బజారి, ఆనంద్గౌడ్, ఆలూరు రామయ్య శెట్టి, ఆలీ, రంగస్వామి, జగదీశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మోహన్ గౌడ్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ , ప్రవీణ్, సెద్రిక్, చిన్న రాయుడు, కృష్ణయ్య గౌడ్, గోవిందు , సూర్య ప్రకాష్ గౌడ్, ఇమామ్ సాబ్, జయరాం రెడ్డి,వీరేష్, రాముడు ఆంజనేయులు , లక్ష్మణ్, రమేష్, పుల్లారెడ్డి, నర్సింహులు,యువ నాయకులు సంతోష్, రామకృష్ణ నాయుడు , మధుసూదన్ రెడ్డి, గోవిందు, సిద్దు ఆనంద్, రామకృష్ణ, మహ బూబ్, ప్రాణేష్ , జయ రామ్గౌడ్,నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ధరూర్ /గట్టు

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలం యర్సందొడ్డి గ్రామానికి చెందిన కుర్వ బుడన్న వ్యవసాయ పొలం వద్ద పనిలో నిమగ్నమై విద్యుత్ షాక్ తో మృతి చెందారు. మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత అందుబాటులో లేనందున ఆమె ఆదేశాల మేరకు.. ఆనంద్గౌడ్, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, సదలోని పల్లి గోపాల్, లక్ష్మన్, కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబం సభ్యులను పరామర్శించి, ప్రభుత్వము తరుపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.



సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - గట్టు

మండలంలోని కేంద్రంలోని వివిధ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదా రులకు అందజేశారు. గట్టు మండలానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల 69వేల 500లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

- కలెక్టర్ బీ ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయం అని, ఆయన చూపిన బాటలో నడవాలని , కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాల యాల ఆవరణంలోని బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్య కతపై పలు పుస్తకాలు రచించారని పేర్కొన్నారు. ఆయన త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ఆగష్టు 6న జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తోందని అన్నారు. ఆయన జీవితం, వారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకో వాలని సూ చించారు. ప్రభుత్వ ఉద్యోగులు, సంక్షేమాభివృద్ధి కార్యక్ర మాలు చిత్తశుద్ధితో అర్హులైన పేదవర్గాల వారికీ అం దేలా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కాం తమ్మ, ఏ.ఓ వీరభద్రప్ప, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, బీ.సీ. సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి సరోజ, జిల్లా అధికారులు,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనకు ఆయన జీవితం అంకితం..

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని ఆర్. ఐ వెంకటేష్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జ యంతి సందర్భంగా ఎస్పీ టీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ చిత్రపటం వద్ద పూలను ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.ఐ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై తెలియజేశారని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయంగా స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సెక్షన్ అధికారులు,ఐటీ డీసీఆర్బీ ,ఎస్బీ విభాగాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి..

తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతిలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ప్రజా యుద్ధ నౌక గద్దర్ తెల ంగాణ రాష్ట్రసాధనకు సబ్బండ వర్గాల అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేశారని, ఆయన త్యాగాలు తెలంగాణ చరిత్రలో నిలిచిపోయాయని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తెలంగాణ జన సమితి పార్టీ ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు రామ్మోహన్, భద్రప్ప, వీరేష్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఈ వెంకటయ్య మాట్లా డుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యతను సంపాదించి, తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నివాళులర్పించి అనంతరం 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్న జయశంకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి కారణమయ్యారని పేర్కొన్నారు. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడనీ, జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినిపించిన గొప్ప పోరాట యోధునిగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు చక్రధర్ , నాగరాజు , దస్తగిరి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ నర్సమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

నవతెలంగాణ - ఉండవల్లి

క్రీస్తు శేషులు ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ జయంతి వేడుకలను తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.తహసీల్దార్ శిరావద్దీన్, డిప్యూ టీ తహసీల్దారు వెంకటరమణా , అధికారులు పాల్గొన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ పలువురు వక్తలు కొనియాడారు.

నవ తెలంగాణ - గట్టు

మండలంలోని బలిగేర గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవితాంతం గడిపిన ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. బాసు హనుమంతు నాయుడు స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు మేము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అలాగే గట్టు మండలంలోని రాయపురం అప్పర్ ప్రైమరీ ఎంపీయూపీఎస్లో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలకు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ నల్ల రెడ్డి సార్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, రాము,రాజు నాయుడు, నూర్ పాషా, లోకేష్, బాసు గోపాల్, డేవిడ్, కోటి, బొజ్జయ్య, నల్లగట్ట రాము, దోర్నాల వీరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్విని మేడం , పాఠశాల ఉపాధ్యాయులు ఖాజా అమీర్, వీరేష్, బద్రుద్దీన్, రాజు , సాగర్ , బుడ్డప్ప, రమేష్, శ్రీనివాసులు, రాముడు అంగన్వాడీ టీచర్ శ్రీ విద్యా , ఎం బీ ఎఫ్ వాలంటీర్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



మల్దకల్లో..



గట్టులో..



ఉండవల్లిలో..

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

- ప్రజా సమస్యలపై గ్రామస్థాయిలో పర్యటించాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో సీపీఐ(ఎం) నుంచి పోటీ చేయడానికి కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రేపల్లె దేవదాసు అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీపీఐ(ఎం) పార్టీ తరపు నుంచి అభ్యర్థులు పోటీలో ఉంటారని , అందుకు గ్రామస్థాయిలో కార్యకర్తలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, వార్డులు పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అధ్యయనం చేయాలని, దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించినప్పటికి వాటిని పంపిణీ చేయడంలో అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పంపిణీ చేసేవరకు లబ్ధిదారులను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో అధికార పార్టీ, ప్రజా ప్రతినిధుల వర్గ పోరులో ప్రజా సమస్యలు పక్కకు పోయాయని, స్వప్రయోజనాల కోసం తప్పా ప్రజా ప్రయోజనాల కోసం ఎవరూ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ వర్గ విభేదాల వల్ల జిల్లాలో పాలన కొంటుపడిందని, అధికారులకు కూడా ఏమి చేయాలో పాలుపోవడం లేదన్నారు. వర్గ విభేదాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని హితువు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కాలేదని అటు బ్యాంకర్లు ఇటు వ్యవసాయ శాఖ అధికారులు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ రైతులను మాత్రం పట్టించుకోవడంలేదని వాపోయారు. అర్హులైన రైతులకు ఎందుకు రుణమాఫీ రాలేదో స్పష్టంగా ఎవరూ చెప్పడం లేదని, ప్రభుత్వం వీటన్నింటికీ స్పష్టమైన హామీ ఇవ్వాలని, అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, రేపల్లె దేవదాసు, వీవీ నరసింహ, ఈదన్న, మద్దిలేటి, ఉప్పేరు నరసింహ, నర్మద, మండల కార్యదర్శులు ఈశ్వర్, నాయకులు వెంకటేశ్వర్లు, మధు, లక్ష్మన్న, రాఘవేంద్ర, వెంకట్ రాముడు, సుంకన్న, రాముడు, నరసింహులుతో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు , మండల కార్యదర్శులు , మండల కమిటీ సభ్యులు , శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

- ఎమ్మార్పీఎస్టీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాదిగ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామపంచాయతీలలో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని ఎం ఆర్ పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెపోగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రలోని తెలంగాణ హరిత టూరిజం సమీపంలో శ్రీనివాస ఫంక్షన్హాల్ లో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్య క్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ నరేష్ మాదిగ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గత 30సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ కాలంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని అనేక పోరాటాలు జరి గావి, ఎంతో మంది ఉద్యమకారులు జైలుకు వెళ్లా ంని, అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఉద్యమాన్ని ఉధృ తం చేశారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకణ ద్వారానే వీరికి విద్యా, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు లభి స్తాయని ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకునే విధంగా సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మసనం 6:1 తో అనుకూల తీర్పు ఇచ్చినందుకు మేము హర్షం వ్యక్తం చేస్తూ, తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. టెక్నాలజీ పెరిగిన కంప్యూటర్ యుగంలో కూడా గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్లు ఊడ్చేది, మల మూత్రలను ఎత్తిపోసే పనులు పారిశుధ్య కార్మికులుగా 95శాతం దళితులు పనిచేస్తున్నరని అన్నారు. ఎంత పని చేసిన పారిశుధ్య కార్మికులకు ఇచ్చే జీతం అరకొర మాత్రమేనని, దేశాభివృద్ధిలో భాగస్వా ములైన వీరిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించండతో పాటు మిగతా ప్రభుత్వ ఉద్యోగులలో సమానంగా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జనాభాకు సరిపడ పారిశుధ్య కార్మికుల సిబ్బందిని నియమించాలని కోరుతూ కారోనా కష్ట కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వైద్య సిబ్బందితో సమానంగా పారిశుధ్య కార్మికులు సేవలు అందించిన తీరు అమోఘం అని, విరి సేవలను గుర్తించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశంసించిన విష యం తెలిసిందే కానీ వీరిని పర్మినెంట్ చేస్తేనే నిజమైన ప్రశంస అని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. భూమిలేని నిరుపేదలకు 1977, అంతకు ముందు జీవనోపాధిగా రాష్ట్రంలో 22,52,340 ఎకరాల అసైన్డ్ భమిని,15,87,101 లబ్ధిదారులకు గత ప్రభుత్వాలు పంపిణీ చేశాయని, ఈ భూ ము లపైన లబ్ధిదారులకు ఏలాంటి హ క్కులు లేకుండా పోయావని అసైన్డ్ భూ ముల చట్ట సవరణ చేసి ఇట్టి లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేతులు మారిన ,అన్యాక్రాంతమైన భూ ములను క్రమబద్దీకరణ చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవ దంలేదని,ప్రభుత్వం అధిక ఫీజుల నియ ంత్రణ చేసి పెద విద్యార్థుల ఉన్నంత చదువులకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బల్గర్ రాజు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ నరేష్ మాదిగ, వెంకటేష్ మాదిగ,ప్రసాద్ మాదిగ, రవీందర్ మా దిగ, దావీదు మాదిగ, ధనుష్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యేల మధ్య .. ప్రొటోకాల్ వాదన



జోగులాంబ గద్వాల :

రాజోలి మండలంలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల మోటార్లను ఉదయం 7.30గంటలకు ఎమ్మెల్యే విజయుడు ఆన్ చేశారు. ఆన్ చేసిన అనంతరం డెలివరీ పాయింట్ దగ్గరకు ఎమ్మెల్యే చేరుకోగానే తుమ్మిళ్ళ లిఫ్ట్ మోటార్ దగ్గరకు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ చేరుకొని ఆన్ చేసిన మోటార్లను ఆఫ్ చేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉందని, తొమ్మిది ఎత్తిపోతల ఏర్పాటుకు నేనే కృషి చేశానని మోటర్లు నేనే ఆన్ చేయాలంటూ ఆయన వాదనను వినిపించారు. ఎమ్మెల్యే ఆన్ చేసిన మోటార్లను ఆఫ్ చేసి ఎమ్మెల్యే వెళ్లిపోయాక నేను మళ్లీ మోటర్ ఆన్ చేసి రైతులకు నీరు అందిస్తానని సంపత్ కుమార్ పట్టుబట్టారు. ప్రస్తుత ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ప్రొటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే నేను నీటి విడుదలకు గత వారం రోజులుగా లిఫ్ట్ అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేశానని, అధికారికంగా నేను మోటర్ ఆన్ చేస్తే మోటర్ ఆఫ్ చేయడం ఏమిటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను గుర్తించి సాగునీరును విడుదల చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అనంతరం తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ దగ్గర రైతులతో కలిసి ఎమ్మెల్యే విజయుడు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బయట ఇచ్చిన ఎమ్మెల్యే విజయుడుతోపాటు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. నీరు డెలివరీ పాయింట్ దగ్గర పారేవరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించారు. జిల్లా పోలీసు యంత్రాంగం శతవిధాల ప్రయత్నం చేసిన ఎవరికి వారు మొండి పట్టుదలతో వ్యవహరిస్తూ ఉండడంతో చేసేదేమీ లేక అధికారులు చూస్తూ ఉండిపోయాడు. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీవో చెన్నయ్య



ఉండవల్లి

నవతెలంగాణ - గట్టు

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంతంపల్లె గ్రామంలోని మంగళవారం ఎంపీడీవో చెన్నయ్య గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఉన్న తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంతకుముందు గ్రామంలోని విద్యార్థుల చేత వాడవాడ తిరిగి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లా డుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటేనే గ్రామంలోనున్న ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉంటుందని తెలిపారు. మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకో విధంగా చూసుకోవలసిన బాధ్యత మన పైనే ఉం టుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మారమునగాల సేరుపల్లి గ్రామాల్లోనూ అధికారులు నీటిని క్లోరినేషన్ చేసి ట్యాంకును పరిశుభ్రత వంటి కార్యక్రమాల్ని నిర్వహించారు. స్పెషలాఫీసర్ విమల ఆధ్వర్యంలో అధికారులు నీటి శుద్ధి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అలాగే మనపాడు మండల లోని స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా నీటి శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను అధికారులు నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో ఎంపీఓ తిరుపతన్న మిషన్ భగీరథ ఏఈ భాష , ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు. వాటర్ మ్యాన్లు, ఎంపీడీవో భాస్కర్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవీందర్ , అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు , అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాతల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే



వనపర్తి : అన్నదాతల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాల పరిధిలోని గుడిపల్లి ప్రధాన కాల్వను ఎమ్మెల్యే మంగళ వారం పరిశీలించారు. గోపాల్పేట మండలం పోలికెపహాడ్ గ్రామం, అల్లీపూర్ నుంచి మోటార్ సైకిల్ పై కెనాల్ వెంట గుడిపల్లి ప్రధాన కాలువ గేట్ల వరకు పర్యటించారు. సీజన్ మొదట్లోనే నీటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేటును తెరిపించి దిగువకు అధిక నీటిని విడుదల చేయించారు. అన్నదాతల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మంగళవారం కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువపై పర్యటించి సమస్యలను గుర్తించారు. దాదాపు1500 క్యూసెక్కుల నీటిని వదిలినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రధానంగా ఈ 15 రోజులనే అన్నదాతలు ఎక్కువగా వరి నాట్లు ఉంటాయని 15 రోజుల వరకు నీటిని విడుదల చేస్తూనే ఉండేటట్లు చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లీవ్వాలి

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీలో ఏడు సంవత్సరాల క్రితం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేద ప్రజలకు అప్పగించాలని సీపీఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బాల్‌నరసింహ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం జరిగిన సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డీప్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి రైతులందరికీ రుణమాఫీ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి పరుశు రాములు, వంగూరు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, నాయకులు జగన్,కాశన్న,రాజు,పురుషోత్తం,ఈశ్వర్ పాల్గొన్నారు.

జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడిగా అశ్విని చంద్రకుమార్ ఎన్నిక

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణంలో జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట సదుర్ల నాగరాజు అధ్యక్షతన నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పట్టణ అధ్యక్షులుగా అశ్విని చంద్రకుమార్, ప్రధాన కార్యదర్శిగా బెక్కెం రాజులను ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా పూలురి నరసింహ, కోశాధికారిగా సదుర్ల సిద్దేశ్వర్, జాయింట్ సెక్రటరీగా విద్యాసాగర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మాందాపురం కృష్ణయ్య, మణిగిళ్ల వెంకట రాములు, రాష్ట్ర నాయకులు కార్యదర్శి కిన్నెర శేఖర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సదుర్ల పాండు, తక్కశిల నాగరాజు, గోపాల్, లోకేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జమ్ములమ్మ గుడికి దారి ఏర్పాటు చేయాలని మెకానిక్ శ్రీను దీక్ష

నవతెలంగాణ- వనపర్తి రూరల్

హిందువుల ఆరాధ్య దైవం జమ్ములమ్మ గుడికి దారి ఏర్పాటు చేయాలని మెకానిక్ శీను ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తిలో పూర్వకాలంలో రాజా రామేశ్వరరావు ప్రతిష్టాపన చేసినటువంటిదని, రాజా రామేశ్వరరావు సంత కొరకు కొంత స్థలం కేటాయించారన్నారు. ప్రతి మృగశిర కార్తికే జమ్ములమ్మ గుడికి భక్తులు వేలాదిగా తరలివస్తారన్నారు. అప్పుడు సంతకు కేటాయించిన స్థలం మొత్తం భక్తులతో రద్దీగా ఉండేదని, నేడు ఇప్పుడు వచ్చిన ప్రభుత్వాలు సంతస్థలంలో మున్సిపాలిటీ కార్యానికి కేటాయించి జమ్మలమ్మ గుడికి వెళ్లే బాటను 20 ఫీట్ల రోడ్డు వెడల్పు గల బాటను వదిలారని కొన్ని రోజుల తర్వాత మున్సిపల్ కార్యాలయాన్ని ఎస్పీ కార్యాలయం కొరకు కేటాయించడంతో అప్పుడు ఉన్న ఎస్పీ కాలనీవాసులకు హామీ ఇచ్చి నూతన కార్యాలయం ప్రారంభమైన తర్వాత మేము అక్కడికి వెళ్లడం జరుగుతుందని అప్పుడు మీకు ఉన్నటువంటి రోడ్డును ఏదాతతంగా పునరుద్ధరిస్తా మనీ హామీ ఇచ్చారు కానీ నేడు మున్సిపల్ అధికారులు రోడ్డు వదలకుండా చుట్టూ ప్రహరీ గోడ కట్టడం ద్వారా దీక్ష చేపట్టడం జరిగిందని ఈయన చేస్తున్న దీక్షకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఫోన్లో మాట్లాడి నెల రోజులలోగా రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ కౌన్సిలర్ లో ఆయన దీక్షను విరమించారు. ఇది శకం మద్దతుగా అఖిలపక్షం బచ్చు రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమౌళి, కాలనీవాసులు ఎట్లా శ్రీను, వెంకటి సింగోటం బాలస్వామి, శ్రీను, దశరథం, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్‌కు ఘన నివాళి

వనపర్తిరూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆఫీస్ సూపరింటెంట్ ఇంతియాజ్, ఎస్బి ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్, జేఏసీ మాజీ చైర్మన్ వేణుగోపాల్ ,గంధంపరంజ్యోతి, నందిమల్ల అశోక్ ,కౌన్సిలర్ నాగన్న యాదవ్, కంచె రవి, స్టార్ రహీం నీల స్వామి, జానంపేట శ్రీను ,సూర్యవంశం గిరి, చిట్యాల రాము ,జోహెబ్ ,హుస్సేన్ ,మహేశ్వర్ రెడ్డి, రామచందర్ ,లోకాజి రావు ,తోట శీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



వనపర్తి రూరల్ : వనపర్తి రూరల్ మంగళవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త మూడు తరాల ఉద్యమ సారథి కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భూరోజు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ ,మండల దేవన నాయుడు ,ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గన్న నాగరాజు, ఎమ్మార్పీఎస్ అనుబంధాలకు సమన్వయకర్త గణ్ణం గొట్టయ్య, ఎమార్పీఎస్ నాయకులు గంధం శరవందా శివశంకర్ ,కొమ్ము వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ మరుగుదొడ్లను కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

అమరచింత: అమరచింత మున్సిపాలిటీ లోని506 సర్వే నంబర్ లో మిగిలిన ప్రభుత్వ భూమిలో నిర్మించిన మరుగుదొడ్లను కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పురపాలక పట్టణంలోని ఐదవ వార్డుల కాలనీవాసులు నిరసన తెలిపారు. పట్టణంలోని ప్రియదర్శిని ఇందిరా కాలనీలో మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయించేందుకు ప్రయత్నం చేస్తున్న మణికుమార్ పై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు అరుణ్‌కుమార్, ఫిరోజ్, ప్రకాశం, శ్యాంకుమార్‌లు డిమాండ్ చేశారు. కాలనీలోని సర్వే నంబరు 506లో ఒక ఎకరా మూడు గుంటలు ప్రభుత్వ భూమిగా ఉన్నది. అట్టి భూమిని కబ్జా చేసి నాలా పర్మిషన్ తీసుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుడు ధృవీకరణ పత్రాలను చూయించి మోసం చేస్తున్న ఆ వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అప్పట్లో తహసీల్దార్ కు నాలా పర్మిషన్ ఇవ్వాలని ప్రపోజల్ మాత్రమే ఆ వ్యక్తి ఇచ్చినట్లు తెలిపారు. ఆర్డిఓ గాని ఇతరల అధికారులు గానీ ఏమాత్రం నాలా పర్మిషన్ ఇవ్వలేదని వారు వివరించారు. 506 సర్వే నంబరు ప్రభుత్వ భూమిలో 2005లో ఆ ప్రాంత మహిళలకు మరుగు దొడ్లను నిర్మించి ఉన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఉన్న ఆ మరుగుదొడ్లను అట్టి భూమినీ కబ్జా చేసి మరుగుదొడ్లను కూల్చేందుకు ఇటీవల ఆ వ్యక్తి ప్రయత్నం చేశారు. కాలనీ వాసులు అందరూ అడ్డగించడంతో మధ్యలోనే ఆపివేసి తప్పించు కున్నారని వారు ఆరోపించారు. కాలనీలో మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని కాలనీవాసులకు ఉపయోగపడేటట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు. చట్ట పరంగా కబ్జా చేసిన భూమి కాలనీ వాసులకు దక్కేతట్లు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

హీరోషిమా పై దాడి చేసిన అమెరికా అణుబాంబుకు వ్యతిరేకంగా నిరసన

వనపర్తి : హీరోషిమాపై అనుబాంబుతో దాడి చేసిన అమీ రాయి కాకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ కాలనీలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల మాట్లాడుతూ ఆగస్టు 6న జపాన్ నగరం హిరోషిమా పై అమెరికా అనుబాంబు దాడి చేసి 78 ఏళ్లు పూర్తయ్యాయన్నారు. 1945 ఆగస్టు 6 తేదీ ఉదయం 8 గంటల 15 నిమిషాలు ప్రాత కాల వేళలో అమెరికా జపాన్ నగరం ఫిరోసియ పై ప్రథమంగా అనుబాంబు వేసిందన్నారు. ఈ రెండు బాంబుల ఫలితంగా లక్షలాది మంది మరణించారన్నారు. కొన్ని వేలమంది అగ్ని కీళ్లల్లో ఆనవాళ్లు కనిపించక ఆవుతుల య్యారని తెలిపారు. ఈ దాడిలో 1.46.000 లకు పైగా జవాన్లు పౌరులు చనిపో యారని తెలిపారు. ఈ రోజున హిరోషిమాడే గా పిలుస్తారన్నారు. గాజాపై వెస్ట్



బ్యాంకాక్ లో పాలస్తినియర్లపై దాడి చేసి మహిళలను పిల్లలను హతమార్చారన్నారు. అక్కడ ప్రశాంతత వాతావరణం నెలకొల్పేందుకు ఇజ్రాయిల్ సఖ్యత కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కవిత, ఉపాధ్యక్షులు ఉమా, సహాయ కార్యదర్శి రేణుక, లక్ష్మీ నరసింహ కాలనీ కమిటీ అధ్యక్షురాలు రంజాన్ బీ , సుశీల పార్వతీ, శోభ, కాశమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన యువకుడిని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడినటువంటి వనపర్తి పట్టణానికి చెందిన యువకుడు జోహెల్ ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి గృహాన్ని సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు .మెరుగైన వైద్యం చేయించుకొని త్వరగా కోలుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు ఉన్నారు.

ఎఫ్‌సీఐకి మిల్లర్లు ధాన్యం అప్పగించాల్సిందే: కలెక్టర్



వనపర్తి : అగ్రిమెంట్ చేసుకొని వరి తీసుకున్న రైస్ మిల్లర్లు నిబంధనల ప్రకారం ఎఫ్‌సిఐకి ధాన్యం అప్పగించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఐడీఓసి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులతో సియంఆర్ రైస్ అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. జిల్లా నుండి రోజుకు 56 ఏ. సి.కే ల ధాన్యం అప్పగించాల్సి ఉండగా కేవలం 6,7 ఏ.సి.కే ల ధాన్యం మాత్రమే వెళుతుందని అన్నారు. రేపటి నుండి బియ్యం ఇవ్వని రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిల్లర్లకు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డి.యం. సివిల్ సప్లై షేక్ ఇర్ఫాన్, రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రియాంకపై చర్యలు తప్పవు: ఎమ్మెల్యే



కందనూలు : జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆసుపత్రిలో వైద్యురాలు ప్రియాంక నిర్లక్ష్యం వల్ల కావ్య అనే బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులతో పాటు పలు రాజకీయ పార్టీలు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో మంగళవారం ఆయన కావ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆసుపత్రి వైద్యురాలు నిర్లక్ష్యం వరస సంఘటనలపై వివరించగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్కు మరియు జిల్లా ఎస్పీకి వివరాలను వివరించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రిని సీజ్ చేసి వైద్యురాలపై కఠిన చర్యలు తీసుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ- ధరూర్


ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సునీతా, కృష్ణ లు పదోన్నతి బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుమాల రేవతి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులను విద్యార్థులతో కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడు గ్రామీణ ప్రాంతాలలో విద్యకు దూరమౌతున్న విద్యార్థులను పాఠశాల బాట పట్టించి,విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కల్పించి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జ్యోష్న,మహేష్, ఆంజనేయులు, వీరన్న గౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఖాజా బీ గ్రామస్థులు తదితరులు ఉన్నారు

జూరాలలో 33 గేట్లు ఎత్తివేత

- 5యూనిట్ లో కొనసాగుతున్న విద్యుత్ పత్తి
- స్వల్పంగా పెరిగిన వరద నీరు

నవతెలంగాణ ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో మంగళవారం నాడు అధికారుల సమాచారం కొరకు ప్రాంతం నుండి వరద నీరు స్వల్పంగా పెరుగుతూ వస్తుందని పీజేపీ అధికారులు తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులు 33 గేట్లు వ్యక్తి శ్రీశైలం జలాశయంలోనికి రెండు లక్షల52 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నాట్టు తెలిపారు. అదే తరుణంలో జూరాల ప్రాజెక్టులోని 318.516 నీటిమట్టం ఉండగా జూరాలలో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్ నుండి 22వేల421 క్యూసెక్కుల నీరును దిగకు వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులోని నెట్టెంపాడుకు 750 బీమా వన్ 650 బీమా-2 750, కోయిల సాగర్ 315, లెఫ్ట్ కెనాల్ 820రైట్ కెనాలుకు, 717 ప్యానల్ కాల్వకు 850 ,జూరాల ప్రాజెక్టు నుండి మొత్తం మీద దిగువ ప్రాంతానికి రెండు లక్షల 49 వేల సున్నా 359 దిగివకు వదులుతున్నారు అని పీజేపీ అధికారులు తెలిపారు.



వనమహోత్సవం విజయవంతం చేద్దాం

• కలెక్టర్ బాదావాత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బాదావాత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వనమహోత్సవంపై అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డీఎఫ్ఓ రోహిత్ గోపిడిలతో అన్ని శాఖల జిల్లా అధికారులతో, కలెక్టర్ కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుత 2024 సీజన్‌లో ఆయా శాఖల వారీగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వనమహోత్సవంలో నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో ముడిపడిన వనమహోత్సవానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యత నిస్తూ లక్ష్యాల సాధనకై పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. మొక్కలు నాటే కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా కార్యక్రమాలను రూపొందించిన సమయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించాలని, గ్రామీణ ప్రాంతాలలో మండల ప్రత్యేక అధికారులను, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ పాలకవర్గాల సభ్యులను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత





లక్ష్యాన్ని అధిగమించేలా చొరవ చూపాలని అధికారులకు హితవు పలికారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటాలని, దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యాల సాధన కోసం అనువైన స్థలాలను గుర్తిస్తూ, మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాలతో పాటు, చెరువులు, కాలువ కట్టలపైనా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వారంల్లోపు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వంద శాతం మొక్కలు నాటించాలని గడువు విధించారు. తమ శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోకపోతే కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. వనమహెూత్సవ కార్యక్రమం ప్రగతి గురించి రోజు వారీగా నివేదికలు సమర్పించడంతో పాటు, వివరాలను వెంటనే ఆన్‌లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని, రైతులకు కావలసిన ఉద్యానవన పండ్ల తోటలకు సంబంధించి రైతులకు కావలసిన మొక్కలు నాటించాలని సూచించారు. వనమహోత్సంలో పెద్ద మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, జియో ట్యాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు తరచూ మొక్కల పెరుగుదల, సంరక్షణపై తనిఖీలు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించకుండ త్వరితగతిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. మొక్కల నాటిన తీరును మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖర్జూర, ఈత మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా ఈనెల తొమ్మిదో తేదీన పెద్ద ఎత్తున ర్యాలీ ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించినట్లు ఇందులో ప్రజాప్రతినిధులతో జిల్లా అధికారులతో వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థులు, యువకులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బిజినేపల్లి : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం కేవీకే ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంచడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా అటవీ విస్తరణ కోసం అనవైన మొక్కలు మరియు వాటి పెంపక విధానం గురించి తెలియజేశారు డాక్టర్ టి.ప్రభాకర్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెవికె పాలెం మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి మరియు భూసార పరిరక్షణకు మొక్కలు నాటడంవలన కలిగి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి జి.కథలప్ప జిల్లా భూగర్భ జలాల అధికారి రమాదేవి ఏపిఓ మల్లికార్జున్ వెంకటాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందితో మొక్కలు నాటడం జరిగింది. ఈ వన మహోత్సవంలో కేవీకే ప్రాంగణంలో జామ మామిడి సపోటా రేగు నిమ్మ కొబ్బరి బొప్పాయి వంటి పలవృక్షాను నాటారు కార్యక్రమంలో డాక్టర్ మల్లారెడ్డి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ ఆదిశంకర్, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



ఘనంగా ఆత్మీయ వీడ్కోలు, స్వాగతం

నవతెలంగాణ-ఉప్పునుంతల

బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో ఆత్మీయ వీడ్కోలు, స్వాగతం కార్యక్రమాన్ని హెచ్.ఎం శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ హెచ్.ఎం శ్రీనివాస్ రెడ్డి, కట్ట అనంత రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు బిచ్యా నాయక్, ఏఏపీసీ చైర్ పర్సన్ అరుణ, లింగమయ్య పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేసి పదోన్నతిపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు బాలమణిని శాలువ, పూలదండతో అతిథులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా బదిలీ పైన పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయురాలు చందనను శాలువ, పూలదండతో సన్మానించి స్వాగతం పలికి నాణ్యమైన విద్య అందించాలని కోరారు. సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, ఆర్.కృష్ణ, రతన్ సింగ్‌లు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ మిగిలిన పనులు ప్రారంభం

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మంగళవారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించినప్పటికీ విద్యుత్తు సమస్య, నీటి సమస్య నెలకొనడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి రూ.40లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. ఈ పనులు చేపట్టడానికి ప్రస్తుతం రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టకపోవడం వల్ల లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించలేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు శానవాజ్ ఖాన్, జమ్ముల శ్రీకాంత్, పడకంటి వెంకటేష్, హనుమా నాయక్ తదితరులున్నారు.

తెలంగాణ క్లస్టర్ స్థాయి క్రీడా సమ్మేళనం

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని వట్టెంలో జవహర్ నవోదయ విద్యాలయంలో తెలంగాణ క్లస్టర్‌స్థాయి క్రీడల సమ్మేళనం ఈ నెల 7, 8 తేదీలలో వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్ తదితర క్రీడలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నవోదయ విద్యాలయాల క్రీడాకారులు పాల్గొంటారన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో వివిధ క్యాటగిరిలలో ఉత్తమ ప్రతిభావంతులైన క్రీడాకారులను రీజనల్ స్థాయికి ఎంపిక చేసి పంపుతామని ఆయన చెప్పారు. బుధవారం నాటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా, శాఖాధికారులు హాజవుతారు.

ఎంఎల్‌హెచ్‌ఎస్ వర్కర్స్‌కు..
ఉద్యోగ భద్రత కల్పించాలి : ఎం.నరసింహ

నవతెలంగాణ -నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలోని పీహెచ్‌సీలో(మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్) నేషనల్ హెల్త్ మిషన్స్ స్కీమ్‌లో పనిచేసే ఎమ్ఎల్‌హెచ్‌పీలకు గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమకు కనీస వేతన చట్టం ప్రకారం జీతం అమలు చేయకుండా, డ్యూటీ చార్ట్ ప్రకారం గాక అనేక రకాల పనులను తక్కువ జీతాలకే నిర్వహిస్తున్నామని తీవ్ర ఆవేదన చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఎంఎల్‌హెచ్‌పీల జనరల్ బాడీ మీటింగ్, సాయికుమార్ అధ్యక్షతన లక్ష్మణాచారి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ విద్యార్హతతో, డిస్టిక్ సెలక్షన్ కమిటీ ఎన్నిక ద్వారా ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.44వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.30వేలు మాత్రమే చెల్లిస్తూ అన్ని స్థాయిలో పనులు చేయించుకోవడం అన్యాయమన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించి ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు ఏఐటీయూసీ అండగా ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి, శివ పాల్గొన్నారు.

మండల డిప్యూటీగా తహసీల్దారు రవికుమార్

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల డిప్యూటీ తహసీల్దార్‌గా రవికుమార్ స్థానిక ఎమ్మార్వో నుండి పదవి బాధ్యతలు తీసుకున్నారు. గతంలో గద్వాల జిల్లాలో పనిచేసే బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రజలతో కలిసి ఉండి ఆఫీసుకు వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకొని పరిష్కా రమయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రం బల్మూరులోని ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ పాండు నాయక్ విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు డిక్షనరీ, స్లిప్పర్ చెప్పులు అందజేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ అందిస్తున్న సంక్షేమ వసతులను సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు కూడా శారీరక వ్యక్తిగత పరిశుభ్రత పాటించి అనారోగ్యాలు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. హాస్టల్లో సమస్యలు ఏమైనా ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10గంటలకు ఎంపీడీవో ఆఫీసులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీకి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ ఉంటుంది. కాబట్టి మండలంలోని అర్హులైన అభ్యర్థులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆపద్బాంధవులు.. మాజీ సర్పంచులు

• కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -ఊరుకొండ



ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందించి మాజీ సర్పంచులు తలసాని అనిల్‌రెడ్డి, దండోద్కర్ అనిత నాగోజీలు ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారని కాంగ్రె స్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన పోలె వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ సర్పంచులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి రూ.5వేలు, ఊరుకొండపేట మాజీ సర్పం చ్ అనితనాగోజి రూ.5వేలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ రూ.3వేలు మొత్తం రూ.13వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకు లు మాజీ సర్పంచ్ వెంకటమ్మ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బుచ్చమ్మ పాపయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు అజహర్, మక్బుల్, అలీమ్, సజీ ద్, నానులాల్, తాళ్ల శేఖర్, అనుశీ, అమ్ము, ఇంతియాజ్, ఆరిఫ్, కప్పెర మల్లేష్, కప్పెర క్రిష్ణ, ఓర్సు పెద్ద జంగయ్య, బక్కయ్య పాల్గొన్నారు.

సాగు చేసిన పంటను సర్వ నాశనం చేశారు

• మొలకెత్తిన పత్తి మొలకలు ధ్వంసం

• బాధితులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-ఊరుకొండ

తాము వేలకు వేలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పత్తి పంటను సర్వనాశనం చేశారని మండల పరిధిలోని జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన మహిళ రైతు అయినాల సౌజన్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అర్ధరాత్రి మండల పరిధిలోని జయ బోయినపల్లి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 58/అ/2లో గల ఎకరం భూమిలో సాగు చేసిన పత్తి పంటను గ్రామానికి చెందిన ఎలుగొండ కృష్ణారెడ్డి, మాదా యిపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ పెంటయ్యలు చక్కగా మొలకెత్తిన పత్తి మొక్కలు ధ్వంసం చేశారని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదివరకు కూడా ఇలాగే సాగు చేసిన పంటను ధ్వంసం చేశారని వారు వాపోయారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు అయినాల సౌజన్య పంటను ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర(లు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆమె పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఎలుగొండ కళావతమ్మ పత్తి పంటను సాగుచేసిన రైతు పూర్య నాయక్‌కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. పంట సాగు చేసి జీవనం సాగిస్తున్న తమను ఇబ్బందులకు గురిచేస్తున్న కృష్ణారెడ్డి, పెంటయ్య, కళావతమ్మల నుండి రక్షణ కల్పించాలని ఆమె కోరారు.